# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 04-5-2024 | సంపుటి: 17 | సంచిక: 54 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పరిశీలిస్తాం

ఎన్నికల నేపథ్యంలో బెయిల్ పిటిషన్‌పై విచారణ



న్యూఢిల్లీ,మే3: ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు ఒకవేళ తాత్కాలిక బెయిల్ ఇవ్వాలనుకుంటే ఎలాంటి కండిషన్స్ పెట్టాలో తయారు చేయమని ఈడిని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశించింది.

మిగతా 2లో..

## వీడియో కాన్ఫరెన్స్ వద్దు

నేరుగా విచారణకు హాజరవుతా: కవిత



న్యూఢిల్లీ,మే3: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరు పరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు.

మిగతా 2లో..

# రాయబరేలి బరిలో రాహుల్

రాయబరేలి, అమేఠీలలో కాంగ్రెస్ నామినేషన్లు

రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ దాఖలు

హాజరైన సోనియా, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే

అమేఠీలో నామినేసన్ వేసిన కిశోరీ లాల్ శర్మ

రాహుల్ నామినషన్‌కు హాజరైన రేవంత్



లక్నో,మే3: రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే,

మిగతా 12లో..



# పాంచ్ న్యాయ్ .. పచ్చీస్ గ్యారంటీస్

## తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల

విభజన హామీల అమలుకు కృషి

ఎపిలో కలిసిని ఐదు మండలాలు వెనక్కి

మేడారం జాతరకు జాతీయహోదా కల్పన

పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా

యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం

గాంధీభవన్‌లో విడుదల చేసిన దీపాదాస్ మున్షీ

హైదరాబాద్,మే3 : అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలతో పాటు బోలెడన్ని హామీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రత్యేకంగా ఓ మేనిఫెస్టో రిలీజ్ చేసింది జాతీయ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ – పచ్చీస్ గ్యారంటీస్ పేరుతో ఓ మేనిఫెస్టో విడుదల చేసింది. దీన్ని తుక్కుగూడలో జరిగిన సభలో తెలుగులోనూ విడుదల చేశారు. అయితే తెలంగాణకు ఏమి చేస్తారో ప్రత్యేకంగా మేనిఫెస్టో విడుదల చేయాలనుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏమేమి చేస్తామో వివరిస్తూ.. మేనిపెస్టోను సిద్ధం చేసి.. విడుదల చేశారు. తెలంగాణ ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీల పేరుతో దీన్ని రూపొందించారు. మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో 23 అంశాలు

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ దండే విట్టల్‌కు హై కోర్టు షాక్

ఎమ్మెల్సీ ఎన్నిక చెల్లదంటూ తీర్పు

బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ



ఆదిలాబాద్ బ్యూరో మే 3 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండ విట్టల్ కు హైకోర్టు షాక్ ఇచ్చింది. స్థాని క సంస్థల నుంచి 2022లో ఎమ్మెల్సీగా ఎన్నికైన దండె విట్ట ల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. దండె విట్టల్ ఉమ్మడి ఆదిలాబాద్ స్థా నిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి గా బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. నిర్మల్ ప్రాం తానికి చెందిన సారంగాపూర్ జెడ్పిటిసి సభ్యుడు, నిర్మల్ జి ల్లా జడ్పిటిసిల ఫోరం అధ్యక్షు డు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి కూ డా బిఆర్ ఎస్ పార్టీ తరపున రెబల్

మిగతా 12లో..

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

మే 6నుంచి తొలిదశ రిజిస్ట్రేషన్

హైదరాబాద్,మే3 : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ' (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. మే 6 నుంచి 25 వరకు మొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్

మిగతా 12లో..

# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర



హుస్నాబాద్,మే3( : ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని

మిగతా 2లో..

మళ్లీ రంగంలోకి దిగిన చంద్రబాబు

కాంగ్రెస్ మాటున రాజకీయాలు

దేవుడిపై ఒట్లు పెట్టి రేవంత్ మోసం

కరీంనగర్ ప్రచారంలో హరీష్‌రావు విమర్శలు

సిఎం రేవంత్ సవాల్ స్వకీరిస్తున్నా

ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేయాల్సిందే

అప్పుడే రాజీనామాతో సిద్ధంగా ఉంటా

సిద్దిపేటలో సిఎం రేవంత్‌కు సన్మానం చేస్తా

సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

# విభజన హామీలు తుంగలోతొక్కారు

## పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు

బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీ తరలింపు

బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు.. రిజర్వేషన్ల రద్దు

కులగణన చేపట్టకుండా చేయడంలో ఆంతర్యమిదే

400సీట్ల వెనక భారీకుట్ర దాగివుంది

లక్షలకోట్ల నిధులు గుజరాత్‌కు తరలింపు

రిజర్వేసన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

ధర్మపురి సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



ధర్మపురి,మే3: పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో సిఎం మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ

మిగతా స్టేట్ రౌండప్ లో

# బెంగాల్లో హిందువులకు రక్షణ లేదు

## రెండో తరగతి ప్రజలుగా చూస్తున్నారు

రాహుల్‌కు వయనాడ్‌లో ఓటమి ఖాయం

అందుకే రాయబరేలికి పారిపోయారు

బెంగాల్ ప్రచారంలో మోడీ విమర్శలు



కోల్‌కతా,మే3: బెంగాల్‌లో హిందువులు సురక్షితంగా లేరని ప్రధాని మోదీ అన్నారు. హిందువులను బహిరంగంగా బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ హిందువులను రెండవ తరగతిగా పరిగణిస్తున్నారన్నారు. ఇటీవలి ఘటనలు కొన్ని ఇందుకు ఉదాహరణలని అన్నారు. టీఎంసీ, వామపక్షాలు, కాంగ్రెస్‌లకు అభివృద్ధి దృక్పథం లేదని ప్రధాని మోదీ ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒక రాష్ట్రానికి ఏం చేయగలవో అలోచించాలంటూ విజ్ఞప్తి చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌లో శుక్రవారం జరిగిన

మిగతా 12లో..

## అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు

ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు

హైదరాబాద్,మే3: కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈకేసులో టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్ పెంద్యాల వంశీకృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీతలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఈరోజు నాంపల్లి కోర్టులో హాజరుపర్చరగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. పది వేల

మిగతా 2లో..

## ఫోన్‌ట్యాపింగ్ పేరుతో అసత్యప్రచారాలు

లోక్‌సభ ఎన్నికల ముందు బద్నాంచేసే యత్నాలు

అడ్డుకోవాలంటూ హైకోర్టులో బిఆర్ఎస్ పిటిషన్

ఫోన్ ట్యాపింగ్‌లో సంచలన విషయాలు

కేసీఆర్ ఆదేశాల మేరకే పనులు చక్కబెట్టాం

పదేపదే పేరును ప్రస్తావించిన రాధాకిషన్‌రావు

ప్రభాకర్ రావు అరెస్ట్‌కు అనుమతివ్వండి

నాంపల్లి కోర్టులో పోలీసుల పిటిషన్



హైదరాబాద్,మే3: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మాజీ సీఎం కేసీఆర్ కోసమే

మిగతా 2లో..

## బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

రాత్రి పట్టుకున్నట్లు అటవీశాఖ వెల్లడి

హైదరాబాద్,మే3 : ఎట్టకేలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన బోనులో చిరుత చిక్కింది. ఐదు రోజులుగా చిరుత కోసం అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. దీన్ని పట్టుకోవడానికి ఐదు బోన్లు,

మిగతా 2లో..



# సంపాదకీయం

## ఎన్నికల వేళ.. మద్యం అమ్మకాల జోరు !

ఎన్నికల వేళ మద్యం అమ్మకాలు పెరిగాయి. ఫలనా పార్టీ అన్న తేడా లేకుండా అన్ని పార్టీలు మద్యం డంపులను ఏర్పాటు చేసుకుంటున్నాయి. కార్యకర్తలు కూడా మందులేనిదే అడుగు బయటపెట్టడం లేదు. దీనికితోడు ఎండాకాలం కావడంతో బీర్లకు యమ గిరాకీ పెరిగింది. ఎన్నికల సమయం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఇకపోతే మద్యంపై అదుపు లేకుండా పోతోంది. ఇటీవల వరుసగా గంజాయి, మాదక ద్రవ్యాల పట్టివేత సంచలనంగా మారింది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని తనిఖీలు ముమ్మరం చేయడంతో డ్రగ్స్‌తో పాటు, గంజాయి పట్టుబడుతోంది. ఇకపోతే సులువుగా డబ్బు సంపాదించాలనుకున్న వారు ఈ వ్యాపారంలోకి దిగుతున్నారు. విస్తుగొలిపే విషయం ఏమంటే చదువుకున్న ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఇందులో పడిపోతున్నారు. తేలికగా డబ్బు సంపాదన కోసం ఈ వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. మరోవైపు మద్యం, గంజాయి వంటివి అందుబాటులో ఉండడంతో జులాయిలు అకృత్యాలకు తెగబడుతున్నారు. ఎపిలో మద్యం ధరలు పెంచినా అమ్మకాలు ఆగడం లేదు. మద్యం ప్రధాన ఆదాయవనరు కావడంతో తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలపై అజమాయిషీ లేకుండా పోతోంది. బ్రాండ్ ఏదైనా డబ్బులు తెచ్చి పెడుతోంది. ఇటీవల గంజాయి కూడా విపరీతంగా పట్టుబడు తోంది. ఎంతగా స్వాధీనం చేసుకున్నా రవాణా ఆగడం లేదు. దీనికి కారణం మార్కెట్లో డిమాండ్ కారణంగా గంజాయి పెంపకానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎపితో పోలిస్తే తెలంగాణలో మద్యం అమ్మకాలు పెరిగాయి. మద్యం అమ్మకాలతో పాటు నేరాలు, ఘోరాలు కూడా పెరుగుతున్నాయి. మద్యం మత్తులోనే నేరాలు జరుగుతున్నట్లు పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. అత్యాచారలు, దొంగతనాలు, కిడ్నాప్‌లు ఇలా అనేక రకాలైన నేరాలకు మద్యం కారణం అవుతోంది. సంపూర్ణ మద్యనిషేధం విధిస్తామని అధికారంలోకి వచ్చిన ఎపి సిఎం జగన్ ఇప్పుడా ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల్లో కనీసం మాటమాత్రంగా అయినా మాట్లాడడం లేదు. మద్యం అమ్మకాలు లేకపోతే ప్రభుత్వం నడిచే పరిస్థితిలో లేదు. దీంతో మద్యం అమ్మకాలను బాహాటంగానే ప్రోత్సహిస్తున్నారు. ఇష్టం వచ్చిన బ్రాండ్లతో అమ్మకాలు చేసి ఖజానా నింపుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడా..ఇక్కడా అన్న తేడా లేకుండా నేరాలు పెరుగుతున్నాయి. అంతెందుకు ఎన్నికల ప్రచార వేళ అమ్మకాలు పెరిగాయి. పార్టీ కార్యకర్తలకు మందు లేనిదే కాలు బయట పెట్టడం లేదు. ఏ పార్టీ అయినా మద్యం, ముక్క ఉండాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నకల తేదీలు దగ్గర పడుతున్న వేళ..అన్ని పార్టీల కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనాల్లో మద్యంతోపాటు ముక్క లేనిదే కదలడం లేదు. అత్యాచార ఘటనల్లో అనేకం కేవలం మద్యం కారణంగానే జరిగినట్లుగా గుర్తించారు. రేపిస్టులకు కఠిన శిక్షలు పడితే ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవు. ప్రభుత్వం తాము కఠినంగా ఉన్నామని అనుకుంటే సరిపోదు. కఠినంగా ఉంటున్నారన్న సందేశం ప్రజల్లోకి వెళ్లగలిగేలా చేయాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు జరగవు. అలా చేయాలనుకున్న వారు కూడా జంకుతారు.అక్రమాలు, అకృత్యాలపై ప్రభుత్వాలు ఉదాసీనంగా ఉండడం వల్లనే దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. అవి ఒక్క ఎపిలోనే జరుగుతున్నాయని చెప్పడానికి లేదు. తెలంగాణతో పాటు ఘనత వహించిన యూపిలో కూడా జరుగుతూనే ఉన్నాయి. గొప్పలుచెప్పుకుంటున్న కమ్యూనిస్టుల ఏలుబడిలో ఉన్న కేరళలోనూ జరుగుతున్నాయి. రాక్షసులకు ప్రాంతం ఏదన్నది ముఖ్యం కాదు. రాక్షస ప్రవృత్తి ఉన్నవారు ప్రపంచమంతా నిండి ఉన్నారు. అలాంటి వారికి మద్యం తోడవుతోంది. వారికి కఠిన శిక్షలు అమలు చేయాల్సి ఉంది. విపక్షాలు కూడా అధికార పక్షాన్ని విమర్శించడం, రాజకీయ లబ్దికోసం నానాయాగీ చేయడం సరికాదు. ఇలాంటి డ్రామాలు కట్టిపెట్టి సంఘటన జరిగినప్పుడు ఉమ్మడిగా ఎలా ముందుకు వెళ్లాలన్న ఆలోచనచేయాలి. ఇకపోతే ఇటీవల చోటు చేసుకుంటున్న సామూహిక అత్యాచార ఘటనలను చూస్తే సామాన్యలకు కూడా భయమేస్తోంది. బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఉంది. చిన్న పిల్లలను కూడా వదలడం లేదు. కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధించి కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇలాంటి ఘటనలన్నింటికి మద్యపానం, మాదక ద్రవ్యాల వాడకం అన్నది ప్రధాన కారణమవుతోంది. ఆయా ఘటనల్లో నిందితులు పూటుగా మద్యం సేవించి.. ఆ మైకంలో ఉచ్ఛనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. మద్యం, గంజాయి విచ్చల విడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వానికి ఒడిగడుతున్నారు. అత్యాచార ఘటనల్లో అరెస్టవుతున్న నిందితుల్లో 60 శాతం మంది వరకూ మద్యం మత్తులో ఉన్నప్పుడే ఆ పైశాచిక చర్యకు పాల్పడుతున్నట్లు వెల్లడవుతోంది. మద్యం విచ్చలవిడిగా అమ్మడం,మాదక ద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో పాలకులు గుర్తించాలి. మత్తులో పేట్రేగుతున్న ఉన్మాదులు..వరుసగా సామూహిక అత్యా చార ఘటనలకు పాల్పడుతున్న తీరును ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయాలి. అత్యాచార ఘటనల నిరోధానికి ఉమ్మడిగా పోరాడాలి. అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో రెచ్చిపోతు న్నారు. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శి స్తున్నారు. దీనికి ఫలానా వారు ప్రభుత్వంలో ఉన్నారు కనుక వారే బాధ్యులని నిందించలేం. ఎందుకంటే వారు చేసే అకృత్యాలకు అధికారపార్టీ వారు లైసెన్స్ ఇవ్వలేదు. వారు మద్యం మత్తులో చేసే ఘటనలు కనుక మద్యం అమ్మకాలపై ఆలోచన చేయాలి. ఇలాంటి ఘటనల్లో దోషులకు కఠిన శిక్షలు వేసేలా చేయాలి. మత్తులో ఉన్నవారికి విచక్షణ ఉండదు. తమ చర్యలపై నియంత్రణ ఉండదు. పశువాంఛ బయటపడే క్రమంలో అమానుష చర్యలకు తెగబడుతుంటారు. అలాంటి సందర్భాల్లో బాధితులు ఎవరైనా వారిని ఎదిరించినా, వారి నుంచి తప్పించు కోవటానికి ప్రయత్నించినా మరింత రెచ్చిపోతారు. హింసాత్మక చర్యలకు దిగుతారు. వీటిని మానసిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. మద్యం మత్తులో ఉండే వ్యక్తికి అదే మైకంలో ఉన్న మరో ఇద్దరు, ముగ్గురు తోడైతే వారి పశుత్వానికి అడ్డూ అదుపు ఉండదు. అలాంటి సందర్భాల్లో వారికి నిస్సహాయంగా, ఎదురించలేని స్థితిలో మహిళలు ఎవరైనా కనిపిస్తే అఘాయిత్యానికి తెగబడతారు. తాను ఒక్కడినే కాదని.. తనతో పాటు మరి కొందరు ఉన్నారన్న భరోసాతో మరింతగా రెచ్చి పోతారు. తమవల్ల వారికి ఏమవుతుందో అన్న భయం కానీ..తరవాత తామేవుతామో అన్న ఆలోచనకానీ ఆ సమయంలో ఉండదు. మత్తులో ఉన్న వారిలో దూకుడు స్వభావం, విపరీత ధోరణి ఉంటుంది. ఇదే నేరాలకు దారి తీస్తోంది.విపరీత ప్రవర్తన, సమాజంపై ద్వేష భావం ఉండేవారికి మద్యం మత్తు తోడైతే అది తీవ్రమైన నేరాలకు కారణమవుతుంది. అందువల్ల మద్యం,గంజాయి లభ్యం కాకుండా అరికట్టే మార్గాలు ఆలోచించాలి. అప్పుడే సమాజంలో ప్రశాంత వాతావరణం రాగలదు.

## బోనులో చిక్కిన శంషాబాద్ చిరుత

మొదటిపేజీ తరువాయి..

20 కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ చిరుతను నెహ్రూ జూ పార్కుకు తరలించనున్నారు. జూలో దీని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌కు తరలించనున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. చిరుతపులి చిక్కడంతో పరిసర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఐదు రోజులుగా వీరంతా ప్రాణ భయంతో గడిపారు. చిరుత పూర్తి ఆరోగ్యంగా ఉందని ఎఫ్‌డీవో విజయానందరావు తెలిపారు. గురువారం రాత్రి సుమారు 8 గంటలకు బోనులో చిక్కిందని చెప్పారు. మేక మాంసం ఎర వేయడంతో బోనులోకి వచ్చిందన్నారు. దీన్ని జూకు తరలించి వైద్య పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిరుతను అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ జోన్‌లో వదలనున్నట్లు విజయానందరావు వివరించారు.



## ఫోన్‌ట్యాపింగ్ పేరుతో అసత్యప్రచారాలు

మొదటిపేజీ తరువాయి..

ఫోన్ ట్యాపింగ్ చేశామంటూ మాజీ పోలీసు అధికారి రాధాకిషన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం నేపథ్యంలో శుక్రవారం ఆసక్తికర పరిణామం జరిగింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే ఎలక్షన్ కమిషన్‌కు ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై ప్రచారం చేస్తున్న నేతలపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. పలు సందర్భాల్లో బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. తమ ఫిర్యాదుపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోరారు. శుక్రవారం ఈ ఫిర్యాదుపై స్పందిస్తామని ఎలక్షన్ కమిషన్ కోర్టుకు తెలిపింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్‌కుమార్ అందించే వివరాలతో.. కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థులను, వారికి ఆర్థిక సాయం అందించేవారిని బెదిరించి లొందీసుకునేవారమని, సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్లు చేసేవారమని, ఎన్నికల్లో వారి నగదు తరలింపును అడ్డుకునేవారమని చెప్పారు. బీఆర్ఎస్ డబ్బు రవాణాకు సహకరించేవారమని తెలిపారు. గత నెల 3 నుంచి 10వ తేదీ వరకు దర్యాప్తు అధికారులు రాధాకిషన్‌ను కస్టడీలోకి తీసుకుని, విచారించిన విషయం తెలిసిందే..! ఆ క్రమంలో గత నెల 9వ తేదీన సేకరించిన వాంగ్మూలంలో.. రాధాకిషన్ పలుమార్లు అప్పటి సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావించారు. పెద్దాయన(కేసీఆర్)కు చిన్న విమర్శ ఎదురైనా చిరాకు పడేవారు. అందుకే.. ఎక్కడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు జరగకుండా అణచివేసేవాళ్లం అని వాంగ్మూలంలో రాధాకిషన్ పేర్కొన్నారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. రాధా కిషన్ రావు వాంగ్మూలంలో మాజీ సీఎం కేసీఆర్ పేరును పలుమార్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. టాస్క్ ఫోర్స్ డీసీపీ నియామకంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని వెల్లడించినట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు, పార్టీలో సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకు తాము పనిచేశామని రాధా కిషన్ రావు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్‌రావు వెల్లడించే వివరాల ఆధారంగా రాజకీయ నేతలతో పాటు వారికి ఆర్థికంగా సహాయం చేసే వారిని లొంగదీసుకున్నామని తెలిపారు. సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్ చేస్తూ ఎన్నికల సమయంలో వారి నగదును అడ్డుకున్నామని రాధా కిషన్‌రావు తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన నగదు తరలింపులో తాము సహకరించినట్టు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు వెల్లడించారు. 2017 లో ఎస్పీగా ప్రమోషన్ వచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించడంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని తెలిపారు. ÷ఖఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు చక్కదిద్దేందుకే తనను ఏరి కోరి టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియమించినట్టు వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియామకం తర్వాత కేసీఆర్ అత్యంత సన్నిహితుల కార్యకలాపాలను చెక్కబెట్టేవాడినని రాధా కిషన్ రావు తెలిపారు. అధికార పార్టీ నగదు రవాణాకు ప్రణీత్ రావుతో సమన్వయం చేసుకోవాలని ప్రభాకర్ రావు ఆదేశాలు ఇచ్చేవాడని వెల్లడించారు. కేసీఆర్‌కు లబ్ది చేకూరేలా ప్రభాకర్ రావు ప్రత్యేక పనులు తనకు అప్పగించే వాడన్నారు. అడిషనల్ ఎస్పీ భుజంగరావు ప్రతి విషయాన్ని ప్రగతిభవన్‌లో కేసీఆర్‌కు స్వయంగా వెళ్లి సమాచారం ఇచ్చేవాడని రాధా కిషన్ రావు వెల్లడించినట్టు తెలుస్తోంది. కేసుకు సంబంధించి నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేయడానికి అనుమతివ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఆర్పీసీ 73 ద్వారా అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## పాంచ్ న్యాయ్ .. పచ్చీస్ గ్యారంటీస్



మొదటిపేజీ తరువాయి..

చేర్చినట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే విభజన చట్టం హామీలు అమలు చేస్తామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యువత కోసం వివిధ యూనివర్సిటీలు తెస్తామన్నారు. మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. ఏపీలో కలిపిన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం చేస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా కల్పిస్తామని తెలిపారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు పెంచుతామని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు.. ప్రతి గడపకు మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల క్రమంలో.. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హామీలు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నట్లు మేనిఫెస్టోలో స్పష్టం చేసింది. ఇందులో హైదరాబాద్ -టూ- బెంగళూరు ఐటీ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ముఖ్యమైనది. రాష్ట్ర అవసరాలు ఆలోచించి మరీ మేనిఫెస్టో తయారుచేశామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. ఈ మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం జరిగేలా రూపొందించి నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు చేశామని వెల్లడించారు. పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీలో భాగంగా మేనిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందని.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం ఏర్పాటు , మేడారం జాతరకు జాతీయ హోదా, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐటీఐఆర్ ప్రాజెక్టు ప్రారంభం, భద్రాచలం వద్ద ఏపీలో విలీనమైన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం వంటి హామీలు ఉన్నాయి. అలాగే 4 సైనిక పాఠశాలలు ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు, కేంద్ర నిధులు నేరుగా స్థానిక సంస్థలకు అందేలా చూడటం, సౌరశక్తి ఉత్పత్తి ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు.విభజన హామీలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరుపుతామని ప్రకటించారు. రాష్ట్రంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు రామగుండం-మణుగూరు కొత్త రైల్వే లైను ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు వంటి హామీ?లను ఇచ్చారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అజారుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర



మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణంగా చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుందని.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయని వ్యాఖ్యానించారు. ఆ పార్టీకి శిక్ష పడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్యారంటీల అమలుకు దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర సరకుల ధరల కొండెక్కాయి. పింఛన్లు రావడం లేదు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ పోయాయి. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. మీరు వినోద్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్‌కు ఏం చేశారు? భాజపా పదేళ్ల పాలనలో పప్పు, ఉప్పు ధరలు పెరిగాయి. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. ఆయన పాలనలో మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రాజెక్టులు కట్టింది.. పనులు చేసింది మేమే. ప్రత్యేక ప్యాకేజ్ ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే కరెంటు మోటార్లు కాలుతున్నాయి. తండాలను పంచాయతీలు చేసింది.. లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చింది మేమే. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారు.. రేవంత్ చేసిందేమీ లేదు. అబద్ధాలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవి తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని హరీశ్ రావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు అయిందన్నారు. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు. సీఎం రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన అభివృద్ధి సాధకుడు.



గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనలో అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. హస్తం పార్టీ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మీటర్లు కాలిపోతున్నయ్, రిపేరుకు రూ. 10 వేలు ఖర్చవుతోంది. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చుండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలి.' అని హరీశ్ రావు అన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కూడా పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టులోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్దిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్దిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ తెచ్చిందే సిద్దిపేట .. సిద్దిపేట లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అభివృద్ధి అంతా మెదక్ లోనే జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి...ఇపుడు సిద్దిపేటకు బీఆర్ఎస్ చేసిందేమి లేదంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే సిద్దిపేట పుణ్యమేనని చెప్పారు. తన చాలెంజ్ ను సీఎం రేవంత్ ఇప్పటికీ స్వీకరించలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని మరోసారి చెప్పారు. పదవుల కోసం విలువలు లేని రాజకీయాలు చేయనన్నారు .తన పదవి కంటే ప్రజల మేలే ముఖ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాడు బాండ్ పేపర్లు, ఇపుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని చెప్పారు. ఒకరు దేవున్ని చూయించి మరొకరు దేవునిపై ఒట్టేసి ఓట్లడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందన్నారు హరీశ్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూముల విలువ బాగా పడిపోయాయని.. రాష్ట్రం దివాల తీసిందని ముఖ్యమంత్రి అనడంతో పెట్టుబడులు రాకుండా పోయాయన్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిం దన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ వద్దు

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో



జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

## కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పరిశీలిస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయాన్ని మే 7న చేపట్టనున్నట్లు కూడా తెలిపింది. మేము బెయిల్ ఇస్తామో లేదో కానీ ఏ పక్షానికి ఆశ్చర్యకరంగా ఉండకుండా చూడాలన్నదే మా ఉద్దేశ్యం అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా తో కూడిన ధర్మాసనం తెలిపింది. అంతేకాక బెయిల్ మంజూరు చేస్తామని ఇరు వర్గాలు ముందుగానే అభిప్రాయానికి రాకూడదని కూడా చెప్పింది. దేశ రాజధానిలో ఎన్నికల నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అంశంపై వాదనలు వింటామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మే 7న విచారిస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు తెలిపింది. ఈక్రమంలో విచారణకు సిద్ధమై రావాలని ఈడీ తరఫు న్యాయవాదికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్



దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. 'ఈడీ అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సమయం పట్టే అవకాశం ఉంది. అందుకే ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. దీనిపై స్పందిస్తూ.. మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తాము వ్యతిరేకిస్తామని ఈడీ తరఫున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు పేర్కొన్నారు. దాంతో మరింత స్పష్టతనిచ్చిన ధర్మాసనం.. 'కేవలం పిటిషన్‌ను మాత్రమే విచారిస్తాం, బెయిల్ ఇస్తామని చెప్పడం లేదు. చివరకు బెయిల్ ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు' అని తెలిపింది. ఇందుకు సంబంధించి వాదనల కోసం సిద్ధమై రావాలని ఈడీకి సుప్రీం ధర్మాసనం సూచించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 21న అరెస్టు అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందన తెలియజేయాలని ఏప్రిల్ 15న ఈడీకి నోటీసులు జారీ చేసింది.

## అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

పూచీకత్తుతో బెయిల్ మంజూరు అయ్యింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్‌లోనే మకాం వేశారు. హస్తిన పోలీసులు నిన్నటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రాత్రంతా విచారించారు. ఫేక్ వీడియో కి సంబంధించిన కంప్యూటర్లు, హార్డిస్కులు, పెన్ డ్రైవ్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు.

**CHANGE OF NAME**

I, **GULAM ABUBAKAR SIDDIQ S/O GULAM DASTAGIR (Old name)** born on 03-11-1969 at Adilabad Earlier was holding Passport No. L932882, DT: 28-07-1992 hereby changing my name and henceforth in future I would be known as **GULAM ABUBAKAR SIDDIQUI S/O GULAM DASTAGIR (new name)**, R/o H.No. 7-7-86 Vidyanagar, Adilabad-504001 Telangana.

**DECLARANT.**
**GULAM ABUBAKAR SIDDIQUI**
**S/O GULAM DASTAGIR**

**Place: Adilabad**
**Date: 04-05-2024**

# పల్లెకు నాయకులు పనికి ఓటర్లు!

అంతు చిక్కని ఓటర్ల నాడి

ఒక పార్టీ నుంచి మరో పార్టీకి వలసలు

వలస నేతల బలమెంతంత వచ్చే ఓట్లు ఎన్ని?

నేతలు పార్టీలు మారితే ఓటర్లు మారుతారా

అభ్యర్థులను వెంటాడుతున్న ప్రశ్నలు

గ్యారంటీలు, సెంటిమెంటు, అభివృద్ధి నమూనా లతో గ్రామాలలోకి వెళ్తున్న నాయకులు

నేరడిగొండ మే 3 ( ప్రజా జ్యోతి):
ఉదయం లేవగానే కోకిల రాగాలతో మసక చీకట్లో పలుగు పార పట్టుకుని పనికి వెళ్తున్న కూలీలు ఎద్దు యవుసం నమ్ముకొని నాగలి ఎడ్లతో రైతులు ఎండను సైతం లెక్కచేయకుండా తమ పనులతో మధ్యాహ్నం 12 వరకు పనులు చేస్తూ కారిన చెమట చుక్కలతో స్నానం చేస్తున్న శ్రమ జీవులను సైతం ఈ ఎండలు హడలెత్తిస్తున్నాయి. అంతేకాదు ఈసారి అదిలాబాదు లోకసభ బరిలో నిలిచిన అభ్యర్థుల అంతరంగికులు, నాయకులు, రోజులు గడుస్తున్నా కొద్దీ ఓటర్ల నాడి అంతు పట్టకుండా నాయకుల్లో కలవరం మొదలయ్యింది, లౌడ్ స్పీకర్లతో, ప్రచార నిమిత్తమై పల్లెలకు వెళ్లిన ప్రచార రథాలు, వెళ్లేసరికి పల్లె ఓటర్లు పనులలో నిమగ్నమై గ్రామాలలో ఉండడం లేదు,నేతలకు ఓటర్లను కలిసే భాగ్యం కలగడం లేదు, దరిమిలా నేతల్లో నాయకుల్లో నైరేస్యం మొదలైంది,..ఓటర్లు పనుల నుండి ఇంటికి వచ్చేసరికి మిట్ట మధ్యాహ్నం ఎండ వేడిమి తాళలేక నాయకులు తిరిగి పార్టీ కార్యాలయాలకు పరిమితం అవుతున్నారు, అలు లేదు చులు లేదు అల్లుడు పేరు సోమలింగం అన్నట్టు పార్టీ కార్యాలయాల్లో ప్రతి గ్రామంలో ప్రతి ఓటర్ ని కలిశాము అంటూ లెక్కలేస్తూ మీనా మీసాలు వేయడం జరుగుతుంది..నాయకులకు పోలింగ్ వేసే రోజులు దగ్గర పడుతున్న కొద్దీ వ్యక్తిగత, సర్వేలు,ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తీరు, చారవాణిల ద్వారా పలకరింపులు ఏ గ్రామంలో ఏ విధమైన పార్టీపరమైన అభిప్రాయాలు ఉన్నాయో సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

**పార్టీలకు ప్రతిష్టాత్మకమే..**
లోకసభ ఎన్నికలు బిజెపి కాంగ్రెస్ బారస లకు ప్రతిష్టాత్మకంగానే మారాయి జిల్లాలో తమ సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బిజెపి, ఐదేళ్లపాటు దూరంగా ఉన్న బిఆర్ఎస్, తెలంగాణ తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన పార్టీగా పగ వేయాలని చూస్తున్నాయి. అదిలాబాద్ రాజకీయాలను ఇంతకాలం శాసిస్తూ వచ్చిన బిఆర్ఎస్ ఎన్నికల్లో పరాజయం పాలు కావడంతో లోకసభ ఎన్నికలు ఆ పార్టీకి ప్రతిష్టాత్మకంగానే ఉన్నాయి, బిజెపి తన సిట్టింగ్ స్థానాన్ని పదిల పరుచుకోవడానికి ప్రయత్నిస్తుంది, కాంగ్రెస్ తన గ్యారెంటీలను నమ్ముకుని గెలవాలని ప్రయత్నిస్తుంది..

**ఎక్కడ పెళ్లిళ్లు జరిగిన...**
ఓటర్లను తమ వైపును ఆకర్షించుకునేందుకు అభ్యర్థులు ఎక్కడ శుభకార్యాలు జరిగినా అక్కడ వాలిపోతున్నారు ప్రచార సరళని మార్చుకొని తప్పనిసరి హాజరై మర్యాదపూర్వక పలకరింపులు సెల్ఫీలతో మచ్చిక వేసుకుంటున్నారు ఈ దాప ఓటర్లు పెళ్లిలలోనే అందుబాటులో కలుస్తున్నారు పెళ్లిలోనే వరుసలు కలుపుతూ ప్రచారాన్ని చేయడం కొసమెరుపు.

**ఓట్ల చీలిక..**
లోక్ సభ ఎన్నికలు ఈసారి హెూరాహెూరీ పోటీలో సాగుతాయని గ్రామాలలో రచ్చబండల వద్ద పిచ్చపాటిగా మాట్లాడుతూ ఉండడం రాజకీయ నాయకులకు కత్తి మీద సమే. పల్లెల్లో మాట్లాడిన ఓటర్ల తీరును బట్టి ప్రతి ఓటరు కీలకంగా మారనున్నరు, ఇదే క్రమంలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు రెండు అంకెల సంఖ్యతో బరిలో నిలబడడంతో ఓట్ల చీలిక ప్రధాన పార్టీలకు వేధిస్తున్న సమస్య ఆ ప్రభావం ఎవరి పై పడుతుందో నన్న బెంగ అభ్యర్థుల్లో కలవరపాటును కల్పిస్తుంది, ఈ పది రోజులు ఎన్నికల వేడి అభ్యర్థులకు అనుచరులకు మరింత వేడిని పెంచేలా ఉందంటున్నారు..

**వలస నేతలు..**
రాజకీయ పార్టీల్లో వలసల పరంపర కొనసాగుతుంది పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి నేటి వరకు జిల్లాలో రాజకీయ పార్టీలో ఒక పార్టీ నుండి ఇతర పార్టీలకు భారీ సంఖ్యలో నేతలు చేరటం ఆయా నేతల పై వ్యతిరేకతతో కొందరు నిరసనలు వ్యక్తి చేయడం లాంటి కార్యక్రమాలతో పార్టీ నాయకులపై లీడర్లపై నమ్మకం సడలడంతో వారి వెంట పడే ఓట్లేన్ని వచ్చే ఓట్లు ఎన్ని అనే లెక్కలతో పార్టీ మారిన నేతలతో




ఓటర్లు మారుతారా అన్న సందేహాలతో నాయకులు కలవర పడుతున్నారు..

**యువత ఎటువైపో?**
నూతన ఓటర్ లిస్ట్ ప్రకారం యువత ఓట్లు 50% ఉండటంతో అంతా 40 సంవత్సరాల లోపు ఓటర్లు ఉండడం పార్టీలకు యువత నాడి పట్టే ప్రయత్నాలు చేయడం ఏది బెటర్ ఎటువైపు మొగ్గు చూపుతారో నని ప్రధాన పార్టీలకు అంతుచిక్కడం లేదు..ఉన్నది పది రోజులే ప్రణాళికతో వెళ్లి ప్రతి ఓటరును కలిసి మచ్చిక చేసుకుని ఓటరు మనసులో ఉన్న మర్మాలను తెలుసుకున్న పార్టీ ఓటర్ల మనసులను దోచుకుంటుందని మే 13న జరగబోయే పోలింగ్ లో నిక్షిప్తం అవుతుందని పల్లె ప్రజలు నవ్వుతూ సెలవిచ్చారు.

## రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు వినియోగించుకోవాలి

బీ ఎస్ ఎఫ్ సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ లో బెల్లంపల్లి ఏ సీ పీ రవికుమార్

బెల్లంపల్లి మే 3 ప్రజా జ్యోతి
ఈ నెల 13 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు పట్టణ ప్రజలు నిర్భయంగా,స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని బెల్లంపల్లి ఏసీ పీ ఏ రవికుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సాయంత్రం బెల్లంపల్లి పట్టణంలోని నెంబర్ వన్ సింగరేణి తిలక్ క్రీడా మైదానం నుంచి కేంద్ర బిఎస్ఎఫ్ భద్రత



బలగాలు స్థానిక పోలీసులు నిర్వహించిన ఫ్లాగ్ మార్చును ఏ సీ పీ .బీ ఎస్ ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ మెయిన్ బజార్ కాంటాక్ట్ చౌరస్తా ,ఏ ఎం సి నెంబర్ టు క్రీడమైదానం మీదుగా కాల్ టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి మీదుగా కవాతు బెల్లంపల్లి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ లు, మంచిర్యాల్ డీసీ పీ అశోక్ ల ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కవాతులోబెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, బెల్లంపల్లి 1 టౌన్ ఎస్సై బి రమేష్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ డి.రమేష్, తాల్లగురిజాల ఎస్ఐ జి నరేష్ లతో , పాటు 50 మంది కేంద్ర బలగాలు( బి ఎస్ ఎఫ్) బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే భారీ మెజారిటీతో ఆదిలాబాద్ లో గెలుపు

5 న కేంద్ర మంత్రి అమిత్ షా స భను విజయవంతం చేయండి
ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో ఆదిలాబాద్ ఎంపీ స్థానాన్ని బిజెపి అభ్యర్థి గెలవ బోతున్నారని ఆ పార్టీ పార్లమెం టరీ ఇంచార్జ్ ఎంఎల్ఏ పాయ ల్ శంకర్ పేర్కొన్నారు. శుక్రవా రం కాగజ్ నగర్ లో నిర్వహించి న సమావేశంలో





ఎమ్మెల్యే పా ల్వాయి హరీష్ బాబు, రాష్ట్ర నాయకులు అల్జాపూర్ శ్రీనివా స్ తో కలిసి ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఈనెల 5న నిర్వహించనున్న కేంద్రమంత్రి అమిత్ షా వికాస సంకల్ప సభ విజయ వంతానికి తీసుకోవా ల్సిన కార్యచరణపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం బహిరంగ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ అమిత్ షా సభ ను కనివిని ఎరగని రీతిలో నిర్వ హించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చి నట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ సమావేశం లో పార్టీ మండల, జిల్లా నాయ కులు పాల్గొన్నారు.

## ఆపత్కాలం విపత్తు నుండి దేశాన్ని కాపాడిన మోడీ

ఎమ్మెల్యే పాయల శంకర్
జైనథ్ మండలంలో బిజెపి విస్తృత ప్రచారం

ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో





గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే పా యల్ శంకర్ ముందుకు వెళు న్నారు. గూడా గ్రామంలో ఇం టింటికి బిజెపి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రా మాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి నరేం ద్ర మోడీ పాలన తీరును ఆయ న సాధించిన విజయాలను ప్రజల కోసం చేసిన మంచిని ఆయన వివరించారు. కరోనా కాలంలో నరేంద్ర మోడీ సాహ సోపేత నిర్ణయాలు తీసుకొని దేశాన్ని పెద్ద విపత్తు నుండి బ యటకు తీసుకువచ్చారని ఆ యన తెలిపారు. నరేంద్ర మోడీ ఆదిలాబాద్ కు ఆరువేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేశారని ఆయ న గుర్తు చేశారు. ఈ ఎన్నికల అనంతరం ఆ పనులు ప్రారంభ మవుతాయని అన్నారు. తర్ణం బ్రిడ్జి కోసం కూడా కేంద్రం నిధు లు మంజూరు చేసిందని ఆయ న అన్నారు. ఈ సందర్భంగా గూడా గ్రామం యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. బి ఆ ర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బేత రమేష్, సింగిల్ విండో ఛైర్మెన్ భగవంత్ రావు ఆధ్వర్యంలో యువకులు బిజెపి లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్, బోయారు విజయ్, చిలుకూరి జ్యోతి రెడ్డి, అశోక్ రెడ్డి, రఘుపతి, దేవన్న, ప్రతాప్ రమేష్, రాజు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని గెలిపించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి సీతక్క.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి విష్ణునాథ్.

డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు.

నిర్మల్ మే 3 ( ప్రజా జ్యోతి )
ఎంపీ అభ్యర్థి శ్రీమతి ఆత్రం సుగుణ ని గెలిపించాలని కోరుతూ సారంగాపూర్ మండలం లో పాలు గ్రామాలలో శుక్రవారం మంత్రి సీతక్క ప్రచారం చేసారు.ప్రచారం లో భాగంగా ఆలూరు ,మలక్ చించోలి ,బీరవెల్లి గ్రామాలలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఆ కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కనీసంగా 15 సీట్లలో గెలిపించి.. రాహుల్ ప్రధాని కావడానికి సహకరించాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ధరల నియంత్రణ ఉంటుందని తెలిపారు. మోదీ ప్రధాని కాకముందు రూ.25 వేలు ఉన్న తులం బంగారం ధర.. ఇప్పుడు రూ. 85 వేలకు పెరిగిందన్నారు. ప్రస్తుతం బంగారం కొనే పరిస్థితి ఉందా..? అని ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్ ధరను పెంచి, ఎన్నికలు రాగానే వంద రూపాయలు తగ్గించారని విమర్శించారు. మోదీ పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని, కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉండదని, పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ను ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మాయ మాటలను ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలేదని అటు రాష్ట్రంలో, ఇటు నిర్మల్ నియోజవర్గంలో బీఆర్ఎస్ పనైపోయిందన్నారు. ఉమ్మడి పార్లమెంటు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న జరగపోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ



అభ్యర్థి ఆత్రం సుగుణ కి ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో జెడ్పిటీసి పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,దశరథ్ రాజేశ్వర్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజీ నర్సయ్య ,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజమొహమ్మద్ , ఎంబడి రాజేశ్వర్ ,అల్లూరి మల్లారెడ్డి ,అల్లూరి వేణి ,నారాయణ్ రెడ్డి ,సుభాష్ రెడ్డి ,తేజు నాయక్ ,పోతారెడ్డి,ముత్యం రెడ్డి , విలాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హెూమ్ ఓటింగ్

బోథ్ నియోజకవర్గం లో హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటుహక్కు ను వినియోగించుకున్న దివ్యాంగు లు, వయోవృద్ధులు
అదిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గం లోని రెండు సెగ్మెంట్ల లో (అదిలాబాద్ , బోథ్) 803 మంది ఓట్ ఫ్రమ్ హెూమ్

ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)
అదిలాబాద్ పార్లమెంట్ సాధా రణ ఎన్నికలు 2024 లోకసభ ఎన్నికల్లో తొలిసారి వృద్ధులు, వికలాంగుల కోసం కేంద్ర ఎన్ని కల సంఘం ఓట్ ఫ్రమ్ హెూమ్ అవకాశాన్ని కల్పించిందని అది లాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఓట్ ఫ్రమ్ హెూమ్ లో భాగంగా ఎన్నికల సిబ్బంది సదరు ఓట రు ఇంటి



వద్దకే వెళ్లి ఓటు వే యించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అదిలాబాద్ పార్ల మెంట్ నియోజకవర్గంలోని బోథ్ సెగ్మెంట్ లోని పాట్నాపూ ర్ , బోథ్ లో వయోవృద్ధులు, దివ్యాంగులు ఓట్ ఫ్రమ్ హెూం లో భాగంగా శుక్రవారం తన ఇంటి నుంచే ఈసీఐ నిబంధన లకు




అనుగుణంగా ఓటింగ్ కం పార్ట్మెంట్ లో తమ ఓటు హ క్కును వినియోగించు కున్నా రు .ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి రాజర్షి షా మాట్లాడు తూ 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం క ల్పించిందని తెలిపారు. అదిలా బాద్ పార్లమెంట్ నియోజక వ ర్గంలో 803 మంది హెూమ్ ఓటింగ్ వినియోగించు కోను న్నారని తెలిపారు.అందులో 85 సం,పై బడిన వారు 416, వయోవృద్ధులు 384, ఎసెన్షి యల్ సర్వీస్ 3, మొత్తం 803 మంది ఓటర్లు ఉన్నారని అన్నా రు.ఈ కార్యక్రమంలో పిఓ పాటి ల్ వినోద్, మైక్రో అబ్జర్వర్ ప్రవీ ణ్, బిఎల్ ఓ రాఘవేంద్ర, ఏపిఓ ఉమర్, పిసి లు ఉషన్న, సుధా కర్, ఎన్నికల సిబ్బంది, బిఎన్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద, ఫాసిస్టు బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించండి.

ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణక్కను ఆదిలాబాద్ ఎంపీగా గెలిపించండి.

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్ పిలుపు.

నిర్మల్ మే 3 ( ప్రజా జ్యోతి)
సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు నిర్మల్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్(సీపీఐ ఎం ఎల్




న్యూడెమోక్రసీ, కార్యాలయం)లో జిల్లా కార్యదర్శి జె రాజు అధ్యక్షతన జరిగిన ఎన్నికల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య వక్త గా పాల్గొన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశంలో సుదీర్ఘ పరిపాలన సాగించిన బిజెపి ఫాసిస్టు నియంతృత్వాన్ని దేశంపై రుద్దడానికి తగిన భూమిక తయారు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజలపై అన్ని వైపుల నుండి దాడి చేయడానికి అవసరమైన ప్రతిపాదికను తయారు చేసుకున్నాయి . పోరాడే సంస్థల పైన , పోరాటాల పైన తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించడానికి అవసరమైన విధానాలను, వాటిని అమలు చేయడానికి అవసరమైన చట్టాలను , నిబంధనలను రూపొందించాయి. సమాంతరంగా అదే కాలంలో తమకున్న అధికారాన్ని ఉపయోగించి పాలకవర్గ ప్రతిపక్ష పార్టీల పైన దాడులు నిర్వహించి రాజ్యాంగం పైన సంపూర్ణ ఆధిపత్యాన్ని సాధించి దేశంపై ఫాసిస్టు నియంతృత్వాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తూ ఉన్నాయి. అందువల్ల ఈనాడు దేశ ప్రజానీకం ముందున్న ముఖ్యమైన సమస్య ఏమిటంటే బిజెపిల ఫాసిస్టు విధానాలను బహిరంగపరిచి ఓడించాలి. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న ప్రజా ఉద్యమాల పైన, కార్యకర్తల పైన "ఉపా"లాంటి ఇతర క్రిమినల్ చట్టాలను పెద్ద ఎత్తున ఉపయోగిస్తూ ప్రజాస్వామిక వాతావరణానికి కుదిస్తున్నాయి. ఇప్పుడు మొత్తంగానే రద్దు చేసే పరిస్థితికి చేరాయి. ప్రతిపక్ష పార్టీల నాయకుల పైన సిబిఐ, ఈడి, ఐటి లాంటి సంస్థలను ప్రయోగించి ఆ పార్టీల నాయకులను లొంగదీసుకునే వారిలో భాగం చేసుకుంటున్నాయి. ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా విరాళాలన్నిటిని తమ గుప్పిట బట్టి వాటిపై గుత్తాధిపత్యాన్ని సాధించి విరాళాలను ప్రతిపక్షాలకు చేరనీయకుండా అడ్డుకునే పరిస్థితిని కల్పిస్తున్నది. ఆదివాసి భూములకు సంబంధించి 1/70 చట్టం, పెస చట్టం, 2006 అటవీ సంరక్షణ చట్టాలను అమలు చేయకుండా వాటిని పూర్తిగా రద్దు



చేస్తున్నారు. ఫాసిస్టు శక్తులను ఓడించడానికి మనమందరము ఐక్యంగా ఉద్యమించాలి దేశంలో ప్రజలు స్వేచ్ఛ స్వతంత్రాల కోసం, మెరుగైన సమాజం కోసం సాగిస్తున్న పోరాటాల్లో ప్రయోజనాలే లక్ష్యంగా మతోన్మాద, ఫాసిస్టు బిజెపి, ఎన్డీఏ కూటమిని ఓడించాలని, అదేవిధంగా ఆదివాసీ, ప్రజా ఉద్యమాల్లో ముందంజలో ఉండి పోరాడినటువంటి ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణక్కను గెలిపించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం హరిత, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సునారికరి రాజేష్,వెంకటేష్ ,ఎం.లక్ష్మణ్,లింగన్న, దేవా బోజన్న,గంగాధర్,కనిశెట్టి, ప్రసాద్, స్వామి , తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఒక గంట పెంపు

ఆదిలాబాద్ బ్యూరో మే 3, (ప్రజా జ్యోతి)
ఈనెల 13న జరగనున్న పార్ల మెంటు ఎన్నికల్లో పోలింగ్ సమ యాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వు లు జారీ చేసినట్లు జిల్లా ఎన్నిక ల అధికారి రాజర్షి షా తెలిపా రు. ప్రతి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉండగా, ఎండ తీవ్రత ఎక్కువగా ఉ న్నం దువలన పోలింగ్ సమయాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో భా రత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువ లన పోలింగ్ సమయం పెంపు వల్ల పోలింగ్ శాతం పెరిగే అవ కాశం ఉంటుందని అన్నారు.
ఈ అవకాశాన్ని అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ 7 సెగ్మెంట్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదిలా బాద్, బోథ్, నిర్మల్, ముదోల్, ఖానాపూర్ లలో ఉదయం 7.00 గంటల నుండి సాయం త్రం 6.00 గంటల వరకు, ఆసిఫాబాద్, సిర్పూర్ లలో ఉ దయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వర కు పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి : జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి యం సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 : పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి యం సంతోష్, ప్రెసైడింగ్,అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్,డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఆలంపూర్ సెగ్మెంట్ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్





కేంద్రాలను ఆయన పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజవుగా,సాఫీగా జరిగేలా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్,ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం




నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భారత్ ప్రసాద్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రంతో పట్వారి అరవిందరావు, అర్చకులు ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివారెడ్డి, రామాంజనేయులు,దామ నాగరాజు,వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ ఎన్నిక

దేవరకద్ర, మే 3 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అడ్డాకుల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు మునగాల



హనుమంతు ఆధ్వర్యంలో శుక్రవారం రాచాల గ్రామంలో ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా బోయపల్లి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా నాయి కోటి జగన్, ప్రధాన కార్యదర్శిగా దండు మన్యం, కార్యదర్శిగా బలరాం, కోశాధికారిగా దండు శ్రీనివాస్, సలహాదారులుగా నరసింహులు, మన్యం, బాలకృష్ణయ్య, రమేష్, సాయిలు, నాగరాజు, నరేందర్, నరసింహ, అరుణ్, రాములు, రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య యాదవ్, విలేజ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రావు, మాజీ వైస్ ఎంపీపీ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సునీత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మండల్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ బోయపల్లి రాజు, సలహాదారులు దండు నాగరాజు, మండల వైస్ ప్రెసిడెంట్ రామన్న, మోహన్, పాల్గొన్నారు.

## మే 5న,భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఆలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 03: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు జరగబోయే ఎర్రవల్లి మండలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు,ఆ జిల్లా సభకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ సి.ఎం రేవంత్ రెడ్డి రానుండగా,బహిరంగ సభాస్థలిని పరిశీలించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య,వనపర్తి ఎమ్మెల్యే మెఘారెడ్డి,గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ.అనంతరం వారు మాట్లాడుతూ,మే 5న నడిగడ్డలో జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ సభ విజయవంతం చేయుటకు జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు భవనాలు లేకపోతే అది నాకే అవమానం ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్ నగర్ మే 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహిళా సంఘాల సభ్యులు ఎక్కడో చెట్ల కింద కూర్చుని మీటింగ్ లు పెట్టుకుంటే అది నాకు అవమానమని, అందుకే ప్రతి మహిళా సంఘానికి భవనాలు నిర్మించి ఇచ్చే భాధ్యత నాదే అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. శుక్ర వారం ఐఎన్టియుసి రాములు యాదవ్, 35 వ వార్డు కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుల మతాలకు అతీతంగా మహబూబ్ నగర్ జిల్లా ను మనం అభివృద్ధి చేసుకొనే అవకాశం 70 సంవత్సరాల తర్వాత మనకు ఆ భగవంతుడు రేవంత్ రెడ్డి రూపంలో మనకు ఇచ్చాడని ఆ అవకాశాన్ని మనం వినియోగించుకోవాలని , రేవంత్ రెడ్డి ఇప్పుడు మన పార్లమెంటు నియోజకవర్గానికి ఇంచార్జీ గా ఉన్నారు కాబట్టి ఆయనకు బాసటగా నిలిచి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతి గా ఇద్దాం అని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మన పిల్లల భవిష్యత్తు కోసం మన పాలమూరు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సతీమణి



ఆశ్లేష వంశీచంద్ రెడ్డి, రాములు యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, బుద్దారం సుధాకర్ రెడ్డి, విజయ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత గుడి స్థలాన్ని కాజేసిన కబ్జా దారులను తొలగించి భక్తులకు విముక్తి కల్గించిన ప్రభుత్వ అధికారులు.

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 03: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పచ్చర్ల గ్రామములో గ్రామ దేవత లస్మమ్మ అవ్వ గుడి స్థలాన్ని కబ్జా చేసి కాజేయాలని చుసిన కొంతమంది



కబ్జాకోరులను స్థలం నుండి తరిమి అమ్మవారి స్థలాన్ని కంచె వేసి కాపాడిన అధికారులకు పచ్చర్ల గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా వివాదం చోటు చేసుకున్న ఈ ఆలయ స్థలం అనేక గొడవలకు కారణం అయింది.ఏకంగా గుడి స్థలాన్నే అక్రమంగా ఆక్రమించుకునేందుకు కొంతమంది దుండుగుల ప్రయత్నాలు చేశారు.కానీ వాస్తవాలు గమనించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్రమాలకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకొని విచారించిగా అస్సలు విషయాలు బయట పడడంతో అధికారులు తక్షణ చర్యలు తీసుకొని అమ్మవారి స్థలం నుండి అక్రమ దారులని తొలగించి కంచె వేయడం జరిగింది. ఇందులో ముక్యంగా లోకాయుక్తా (కోర్టు)అధికారులు,ఎంపిడిఓ రవీందర్ ,ఎంపీఒ ఖాజావలి, సెక్రెటరీ జనార్దన్, రాజోలి యస్ఐ జగదీశ్వర్ ఛార్జ్ తీసుకున్న తరువాత ఈ సమస్య త్వరగా పరిసీలించి రెవిన్యూ అధికారుల సహకారంతొ వివాదం లేకుండ పరిష్కరించడం అభినందనీయం అని లస్మమ్మ అవ్వ సొసైటీ సంఘము వారు మరియు గ్రామ ప్రజలు హార్షం వ్యక్తం చేశారు.అలాగే మండల ఎంపీడీఓ రవీందర్ సహకారం మరియు గ్రామ పంచాయితీ సెక్రెటరీ జనార్దన్ సహకారం వల్ల గ్రామం లో ఎటువంటి గొడవలకి అల్లర్లకు తావు లేకుండా సామరస్యంగా స్పందించి పరిష్కరించిన తీరు గ్రామస్తులందరిని ఆకట్టుకుంది.ప్రభుత్వ అధికారులు స్వేచందంగా శ్రద్ద వహించి చేసిన ఈ గొప్ప పని వల్ల పలు ప్రశంసలు పొందుతూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. అంతేకాకుండా నేటి సమాజంలో న్యాయం అన్యాయం అనేది తెలుసుకొని న్యాయం చేస్తున్నటువంటి అధికారులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ ఎందుకంటే ఇలాంటి న్యాయము లో చాలా స్పష్టంగా పరిశీలించి గ్రామ దేవత యొక్క స్థలాన్ని కాపాడినందుకు వారి యొక్క కుటుంబాలకు కూడా దేవుడు ఎంతో తోడుగా ఉంటాడని మేమందరం కూడా కోరుకుంటున్నామని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తపరచడం జరిగింది.

## ఎమ్మెల్యే మనవాడు ఎంపీ కూడా మన వాడే

– గత పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీ కే ఎంపీ సీటు కట్టబెట్టిన పాలమూరు ఓటర్లు..

– ఎమ్మెల్యే ఎంపి సెంటిమెంట్ వంశీకీ వర్కౌట్ అయ్యేనా.!

మహబూబ్ నగర్ మే 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలు అధికారంలో ఉన్న అప్పటి టిఆర్ఎస్ పార్టీకే పట్టాం కట్టారు. ఇదే సెంటిమెంటు ప్రస్తుతం పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో వర్కవుట్ అవుతుంది అని రాజకియ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. గత రెండు పర్యాయాలు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల్లో నిలబడిన ఏపి జితేందర్ రెడ్డి, మన్నె శ్రీనివాస్ రెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. అప్పట్లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య బలంగా ఉండడం, రాష్ట్రంలో అధికారం ఉన్న పార్టీ కావడంతో వారి ఎంపీ అభ్యర్థులు సునాయాసంగా గెలువగ లిగారు. ప్రస్తుత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా బీ ఆర్ ఎస్ పార్టి తరపున సిట్టింగ్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి కే గులాబీ బాస్ టికెట్ కేటాయించగా మన్నే తనదైన శైలితో ప్రచారం కొనసాగిస్తున్నారు. పార్లమెంట్ నియోజక వర్గంలో ఉన్న ఎడుకు ఏడు గురు మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడం, దీనికి తోడు జిల్లా వాసి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి వుండటం వంశీ గెలుపును చాలా ప్రెస్టీజియస్ గా తీసుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన చల్లా వంశీ చంద్ రెడ్డి కి కలసి వచ్చె అవకాశాలు మెండుగా వున్నాయి. గత రెండు పర్యాయాలు ఇచ్చిన ప్రజల తీర్పును పరిశీలిస్తే ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యే మనవాడు ఎంపీ కూడా మన వాడే ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని కాంగ్రెస్ పార్టీ క్యాడర్ గట్టి నమ్మకంతో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆయా నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలకు ఈ ప్రాంత ప్రజలు అండగా నిలుస్తున్నారు. ఇదే సెంటిమెంట్ వర్కౌట్ అయితే చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు నల్లేరుమిద నడకనే చెప్పవచ్చు.



## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే03: ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ, రిజిస్టర్ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పోస్టల్





బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శుక్రవారం నుంచి ఈ నెల 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచించారు.ఆ పాఠశాలలో మొదటి అంతస్తులో నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించిన రెండు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్ లు,రెండవ అంతస్తులో మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు పోలింగ్ బూత్ లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సెంటర్ లోపలికి సెల్ ఫోన్ల ను అనుమతించరాదని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఓ గదిలో ఏర్పాటు చేయనున్న పోస్టల్ బ్యాలెట్ ల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ కిటికీలు, తలుపులు పటిష్ఠంగా ఉన్నాయా ? లేదా అధికారులు సరి చూసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ బయట, లోపల సీసీ కెమెరాలను అమర్చాలని అక్కడి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఉట్కూర్,ధన్వాడ, మరికల్ తహసిల్దార్లు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ నాయకుల ఇంటింట ప్రచారం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే03: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహబూబ్నగర్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మద్దూర్ మండల మాజీ అధ్యక్షుడు ఉద్యమకారుడు నీలి జనార్దన్ ఆధ్వర్యంలో కడప కడప తిరిగి కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.మహబూబ్నగర్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డిని తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నిడ్జింత గ్రామా అధ్యక్షుడు జగప్ప,ఉపాధ్యక్షుడు యండి.రఫీ,వెంకట్ రెడ్డి,శివశంకర్,గోవిందు బి అర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖాజా గోరిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

దేవరకద్ర, మే 3 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల కో అప్షన్ సభ్యులు ఖాజా గోరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శు



క్రవారం శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, శాఖాపూర్ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ రమేష్ గౌడ్, నాయకులు బొడ్డు రమేష్, రాజు నాయక్, కొండన్న, శ్రీశైలం, కావలి నాగరాజు, పాల్గొన్నారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహణ పూర్తి : జిల్లాఎన్నికల అధికారి,కలెక్టర్ బి ఎం సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 03 : గద్వాల్,అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్



కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 20 మంది ఉన్నందున అదనంగా 888 బ్యాలెట్ యూనిట్లు అవసరం మేరకు సప్లమెంటరీ రాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గద్వాల నియోజకవర్గానికి 378 బ్యాలట్ యూనిట్లు,అలంపూర్ నియోజక వర్గానికి 363, మొత్తం 741 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు మిగిలిన బ్యాలెట్ యూనిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో రిజర్వ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ రాంచందర్,ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్,వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గా రాజశేఖర్ మాయని నియామకం

కల్వకుర్తి మే 3 (ప్రజా జ్యోతి) : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన రాజశేఖర్ మాయని నియమితులయ్యారు. రాజశేఖర్ గతంలో బీజేవైఎం లో జిల్లా కార్యదర్శిగా పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించడం పట్ల బిజెపి నాయకుడు రాజశేఖర్ ని అసెంబ్లీ కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ కో కన్వీనర్ గా నియమించడంలో సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, రాష్ట్ర బిజెపి మీడియా కన్వీనర్ అభిలాష్ రెడ్డి తో పాటు రాష్ట్ర నాయకులు జిల్లా, మండల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం పార్టీ కోసం పని చేస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీ తో గెలిపిస్తామని పేర్కొన్నారు.



## కారు గుర్తుకు ఓటు వేయండి

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర, మే 3 (ప్రజా జ్యోతి) రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అడ్డాకుల మండల పరిధిలోని రాచాల, పొన్నకల్, కందూరు, శాఖాపూర్, గుడిబండ, అడ్డాకుల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి, 9 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో జరిగిన అభివృద్ధిని అంచనా వేసుకొని ఓటు వేయాలని సూచించారు. కందూరు పెద్దవాగులో ఎండాకాలంలో సైతం కే. ఎల్. ఐ నీటిని ప్రవహింపజేసి వాగు పరిసల గ్రామాలలోని చెరువులను నింపానని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొన్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కరువు ఏర్పడడం, చెరువులు, వాగులు ఎండిపోవడం, గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడడం, రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు జాజాల రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, ఎంపీటీసీల సంగం మండల అధ్యక్షులు రంగన్న గౌడ్, ఉద్యమ నాయకులు మహమూద్, చంద్రమోహన్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, నాయకులు తిరుపతయ్య యాదవ్, బొడ్డు రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

* అధికారులకు జి ఎస్ ఆర్ సూచనలు,
* మండల సర్వసభ్య సమావేశం మళ్లీ వాయిదా,




**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :** మండలంలోని 24 గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. స్థానిక ఎమ్మెల్యే సమస్యలపై అధికారులతో చర్చించి గ్రామాల అభివృద్ధిపై ఒక నిర్ణయానికి వస్తారు. కానీ ఆరు నెలలు గడుస్తున్న మండల సమస్యలపై ఎలాంటి సర్వసభ్య సమావేశం జరగకుండా వాయిదాలు వేస్తూనే వచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ కోరం సభ్యులు 11 మంది హాజరు కాకపోవడంతో ప్రతిసారి వాయిదా వేస్తూనే వచ్చారు. శుక్రవారం జరిగే సర్వసభ్య సమావేశానికి కూడా ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే రావడంతో మళ్లీ వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో పని చంద్ర తెలిపారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఉన్నత అధికారులు ఎక్సైజ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ అధికారులు, వైద్యశాఖ,విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కానీ కోరం సభ్యులు లేక సమస్యలపై చర్చ జరగ కుండా పోయింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కాగా 11 మంది ఎంపీటీసీలు హాజరు కావలసిన సమావేశానికి ఇద్దరు మాత్రమే హాజరు కావడంతో మళ్లీ వాయిదా వేస్తున్నట్టు ఎమ్మెల్యే కి ఎంపీడీవో తెలిపారు. సమావేశానికి హాజరైన అధికారులతో గ్రామాలపై ఉన్న సమస్యల పై చర్చించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మండలానికి అంబులెన్స్ కేటాయించి మూడు నెలలు అవుతుందని అంబులెన్స్ కు కావలసిన డబ్బులను కూడా సమకూర్చడం జరిగిందని వెంటనే అంబులెన్సు మండలానికి తీసుకురావాలని వైద్య శాఖ అధికారికి చెప్పడం జరిగింది. అదేవిధంగా చలి వాగు ప్రాజెక్టు కింద ఉన్న కెనాలి కాలువ పనులను వర్షాకాలం రాకముందే పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఇ కి ఆదేశించార. వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రతి సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు. లేనియెడల అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకముందు జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఈ ఇద్దరు ఎంపీటీసీలకు తోడుగా ఇంకో నలుగురు ఎంపీటీసీలను తీసుకొస్తే కోరం సభ్యులతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించుకోవచ్చు అని మండల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎంపిటిసిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, తహసిల్దార్ సుభాషిని, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలతో అల్లాడుతున్న ప్రజలు

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : వైద్యాధికారి జి.హరికృష్ణ



**కొడకండ్ల / జనగామ, మే 03 (ప్రజాజ్యోతి) :** మండుతున్న ఎండలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఎండలకు తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం, ఉదయం 9 దాటితే చాలు సాయంత్రం 5 గంటల వరకు వస్తున్న ఎండ, వడ గాల్పులతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇక రాత్రి ఏమాత్రం గాలి లేకుండా వస్తున్న ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

మండల వైద్యాధికారి హరికృష్ణ : ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, మత్తు పానీయాలు, శీతల పానీయాలు సేవించరాదని, తరచుగా మంచినీళ్లు తాగాలని మండల వైద్యాధికారి డాక్టర్ జి.హరికృష్ణ తెలిపారు. కొబ్బరి బొండం, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ ద్రవాలను సేవించడం మంచిదని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పిహెచ్ సీ, సబ్ సెంటర్లు, గ్రామ పంచాయతీ, ఆశ వర్కర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరమైతే తప్ప బయటకి వెళ్లరాదని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే చలువ అద్దాలు, గొడుగు, తలపాగా, టోపీ ధరించాలని తెలిపారు. ఎండలో పని చేసేవారు సాధ్యమైనంతవరకు ఉదయం సాయంత్రం వేళలో వీలు చేసుకుని పని చేసుకోవాలని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉంటూ వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రతి ఓటరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలి



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 3.** ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం స్వీప్ నోడల్ అధికారి జడ్పి సిఈఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి జయశంకర్ విగ్రహం వరకు ఓట్ ఫర్ షూర్ నినాదంతో నిర్వహించిన 5కే రన్ ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేలు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రామాట్లాడుతూ,ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కొరకు నిర్వహిస్తున్న,స్వీప్ కార్యక్రమములో భాగంగా ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించడానికి 5కే నిర్వహించడం జరిగిందన్నారు.

**మే 13వ తేదీన జరిగే**

పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతం అధికంగా నమోదయ్యే విధంగా సహకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఉదయమే ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రాలకు రావాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచి నీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు వినియోగం ద్వారానే మంచి పరిపాలకులను ఎంచుకునే వజ్రాయుధం ఓటు హక్కు అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఎన్నికల్లో ఓటు వేయడమే కాకుండా తమ చుట్టు పక్కల వారికి, బంధు మిత్రులను కూడా ఓటు హక్కు వినియగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోరారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి విజయలక్ష్మీ, సిపిఓ శామ్యూల్, ఉద్యాన అధికారి సంజీవరావు, బిసి, ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, జిల్లా ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వ ర్ , మెప్మా సిబ్బంది పట్టణ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, మే3** ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరిక్ష, తొలి ప్రతిభ పట్టా, తొలి మధుర జ్ఞాపక మని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసించి 10 జీపీఏ సాధించిన కస్తూర్బా గాంధీ విద్యాలయం చిట్యాలకు చెందిన కొత్తూరు అంజన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దాపూర్ కు చెందిన ఊరుగొండ సాహిత్య, గాంధీ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన గడ్డం అక్షయ, ముత్యాల అభినయ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో జీ.పీ.ఏ 10 సాధించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరిక్ష అని తన ప్రతిభకు తొలి పట్టా అని, విద్యార్థి జీవితంలో తొలి మధుర జ్ఞాపకమని ఏ విద్యా ఫలితంలో నైనా ముగ్గురి కఠోర శ్రమ దాగి ఉంటుందనీ గురువు, విద్యార్థి, తల్లిదండ్రుల సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని అన్నారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాల్లో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి సమాజంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలని అన్నారు. విద్యా సముపార్జన ద్వారా మాత్రమే మనిషి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, తల్లిదండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ దగిన గొప్ప పౌరులుగా ఎదిగి తలితండ్రులకు అలాగే మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. రామ్ కుమార్, చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కొడెం రఘుపతి, ఎఎంఓ కాగితపు లక్ష్మణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి. శాంత, ఆశీర్వాదం, పరీక్షల విభాగం సహాయకులు కుసుమ కృష్ణమోహన్, ప్రత్యేక అధికారి సుమలత, అకౌంటెంట్ మీనా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జామ మసీద్ సదర్‌గా సయ్యద్ సమాద్

**కాళేశ్వరం మే03 ( ప్రజా జ్యోతి)** కాళేశ్వరం గ్రామంలోని జామ మసీద్ ఎన్నికలు ముస్లిం సోదర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సదర్ గా సయ్యద్ సమద్ నాయబ్ సదర్ షేక్ జానీ నీ . కోశాధికారి గా యస్ డి. ఖాజా పాషా కమిటి సభ్యులు గా ఎం డి. దిన్ మహ్మద్.ఎం డి. హజిబాబా. సయ్యద్ పాషా. యస్ డి. వాజిద్. రియాన్ ఖాన్. ఎం డి. నెలియాజ్.షేక్ ధీన్ మహమ్మద్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ముస్లిం సోదరుల సంక్షేమం కోసం నిరంతరం పనీ చేస్తానని మసీద్ నియమ నిబంధనలు పాటిస్తూ మసీద్ అభివృదికి పాటు పడతానని సదర్ గా ఎన్నికైన సయ్యద్ సమద్ పేర్కొన్నారు నాపై నమ్మకం తొ సదర్ గా ఎన్నుకున్న ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యాలయంలో ఈమ్మమ్ సయ్యద్ నీసర్, మౌజన్ శాఫిక్, షేక్ శేకీల్,కైసర్,మసుద్ నబి, తదితరులు ఉన్నారు.



## బస్ షెల్టర్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ భూక్యా రమేష్,



**శాయంపేట మే 3 ప్రజా జ్యోతి :** మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో కీర్తిశేషులు గుగులోతు నరహన్ జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గుగులోత్ శంకర్ తండ్రి అయిన నరహాన్ జ్ఞాపకార్థం కోసం సూర్య నాయక్ తండలో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని అన్నారు.ఉన్న ఊరికి ఏదో ఒకటి చేయాలని గొప్ప ఆలోచనలతో మరియు తండ్రి మీద ప్రేమతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. బస్ షెల్టర్ నిర్మాణం కోసం 92,000 రూపాయలు అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి,లింగు నాయక్, రాజు,అజ్మీరా దూదా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడు రవీందర్ పాల్గొన్నారు.

## కడియం కావ్యాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*జి ఎస్ ఆర్,



**శాయంపేటమే, మే 3 ప్రజా జ్యోతి :** వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకోడెపాక, మైలారం, శాయంపేట లో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో మోదీని గద్దె దించి, రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలని అన్నారు.బీజేపీ అబద్ధాల ఫ్యాక్టరీ అని, ఓటమి భయంతో ఆ పార్టీ చెప్పే అబద్ధాలకు మోసపోవద్దని కోరారు. మోదీ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్, వంట నూనె, సిలిండర్లు, ఎరువులు, పప్పులు, కూరగాయల ధరలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. మోదీ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాచేలా పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి చేరిక, పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు పలువురు శుక్రవారం కాంగ్రెస్ లోకి చేరారు. కాగా, వారికి ఎమ్మెల్యే జీఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేణుకుంట్ల పృథ్వీరాజ్, మంద నరేష్, కుక్కల రాజు, కుక్కల సంతోష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మొగుళ్ల అశోక్ గౌడ్



**తొర్రూరు, మే 3 ( ప్రజా జ్యోతి ):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తొర్రూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మొగుళ్ల అశోక్ గౌడ్ కు పార్టీ అధినాయకత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాజకీయ అనుభవం కలిగిన ఆయనను పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన డోర్నకల్ ఇన్చార్జిగా వ్యవహరించి ఎమ్మెల్యే గెలుపులో కీలకపాత్ర వహించారు.ఆయన ప్రస్తుతం ప్రచార కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ గా,టిపిసిసి కార్యదర్శిగా వ్యవహరించారు. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేశారు.ఈ నియామకం తన బాధ్యతను పెంచిందని,ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలిచేలా కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, టీపీసీసీ పీఆర్ఓ కప్పర హరిప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి బాట పడుతున్న రాజకీయ నాయకులు

**మహాముత్తారం,మే 3. ప్రజాజ్యోతి:** లోక్ సభ ఎన్నికల ప్రచారానికి రాజకీయ నాయకులు క్రొత్త విధానాన్ని అనుసరిస్తున్నారు.ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రాంతాన్ని తమ ప్రచారానికి అడ్డాగా మార్చుకుంటున్నారు.రోజు రోజుకు ఎండ తీవ్రత మరింత పెరుగుతుండడంతో ప్రజలెవరూ బయట తిరగకుండా ఇంటికే పరిమితం అవుతున్నారు.రాజకీయ నాయకులు ప్రచారం కోసం గ్రామాలకు వెళ్ళడానికి ముందే ప్రజలు ఉదయం 6 గంటలకే ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు.గ్రామాలలో ఎవరు లేకపోయే సరికి రాజకీయ నాయకులు ఉపాధి బాట పడుతున్నారు.ఉపాధి హామీ పని చేసే కూలీలు ఉన్న ప్రాంతానికి వెళ్లి రాజకీయ నాయకులు ప్రచారం చేస్తూ తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఏరోజు కూడా మాబాధలు చూడని రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఇన్ని తిప్పలు పడుతున్నారని ఉపాధి హామీ కూలీలు చర్చించుకుంటున్నారు.




## రిసోర్స్ సెంటర్ ఏర్పాటుపై అవగాహన సదస్సు

**సంగెం, మే 3,(ప్రజా జ్యోతి):** శాంతి మండలం సమాఖ్య కార్యాలయంలో మాడల్ సిఎల్ఎఫ్ పై మండల్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు పై సేర్ఫ్ హైదరాబాద్ కార్యాలయం నుండి సంస్థాగత నిర్మాణం డైరెక్టర్ నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శాంతి మండల సమైక్యను మండల్ రిసోర్స్ సెంటర్ గా మార్చుటకు పరిసరాలను పరిశీలించడం జరిగింది, అనంతరం శాంతి మండల సమాఖ్య నెలవారి ఈసీ సమావేశంలో పాల్గొని మహిళలకు ప్రభుత్వం అధిక ప్రాముఖ్యత ఇస్తుందని తెలిపారు, స్కూల్ యూనిఫామ్స్, పాఠశాలల అభివృద్ధికి అమ్మ ఆదర్శ పాఠశాల కమీటీలకు చైర్పర్సన్ గా నియమించిందని తెలిపారు, మహిళలు నైపుణ్య అభివృద్ధి చేసుకుంటూ వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు , ఉన్న వ్యాపారాలను కాకుండా అవసరాలకు అనుగుణమైన కొత్త వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో రాణించాలని తద్వారానే మహిళలు కోటీశ్వరులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని, అదేవిధంగా విద్యార్థులకు మంచి బోధన వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని అధ్యక్షులను కోరారు. అనంతరం అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి మాట్లాడుతూ శాంతి మండల సమాఖ్య లోని మహిళలందరూ సంఘటితంగా జీవనోపాధిని ఏర్పాటు చే సుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు దయాకర్, సరిత, భవాని,చంద్రశేఖర్, ఏపిఎం కిషన్ సీసీలు కుమారస్వామి,బొజ్జ సురేష్, సంపత్, కృష్ణమూర్తి, రాజయ్య ,ఎలియా, అధ్యక్షురాలు కళ్యాణి, కార్యదర్శి రాజమణి కోశాధికారి రేణుక, ఆఫీస్ స్టాఫ్ సుజాత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 10/10 వచ్చిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులను జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కే.సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆరవ తరగతి నుండి ఐదు సంవత్సరాలు ప్రైవేట్ స్కూల్ కు దీటుగా జ్యోతి రావు పూలే గురుకులాలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం వల్ల వారికి 10/10 మార్కులు సాధించారని, 10/10 వచ్చినందుకు వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు.విద్యార్థులు బాలిని మనస్విని, ఉమ్మల్ల మౌనిక,బుల్లె అమృత,ఇప్పలపల్లి సంజన,గూడెల్లి రక్షిత అనే విద్యార్థినులు 10/10 జిపిఏ సాధించినందుకుగాను ఆ విద్యార్థులను అభినందించి వారి తల్లిదండ్రులకు శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలి

ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే3** .కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 6 వ తారీఖు నుండి నిర్వహించే డిగ్రీ ఎగ్జామ్స్ వాయిదా వేయాలని ఎన్.ఎస్.యు.ఐ జి ల్లా ప్రధాన కార్యదర్శి మాట్టే వాడ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఎక్కువగా ఉన్నం దున డిగ్రీ పరీక్షలు నిర్వహించడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడాల్సి వస్తుందని అన్నారు. ఎండాకాలంలో విద్యార్థుల పరీక్షలు నిర్వహించడంతో వడదెబ్బకు గురి కావడం జరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈనెల 6 తారీకు నుండి జరిగే డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని వి.సి చాంబర్ గారిని హెచ్చరించడం జరుగుతుందని తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించండి



**రేగొండ ప్రజా జ్యోతి మే 3** ఈరోజు రేగొండ మండలంలోని బాగిర్డిపేట, గూడపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మరియు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొనడం జరిగింది. సుధీర్ కుమార్ ని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కార్యకర్తలను కోరడం జరిగింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ కి కదిలిన కాంగ్రెస్ నాయకులు

కొండ మల్లేపల్లి మే 03 ప్రజా జ్యోతి: నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు భాగంగా శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ కు కొండమల్లేపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు పత్రికా రంగంలో రాణిస్తూ ప్రజా గొంతుకకై బిఆర్ఎస్ పార్టీని ఎదిరించి అలుపెరుగని



పోరాటాలు చేసి కేసీఆర్ ఆగడలను బట్టబయలు చేసిన ప్రజాగొంతూక తీన్మార్ మల్లన్న ను చట్టసభల్లో పంపించేందుకు ప్రతి ఒక్కరు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ ,తీన్మార్ మల్లన్న కమిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ నాగటి హరీష్,క్యు న్యూస్ దేవరకొండ ఇంచార్జ్ ఆదేపూ సతీష్ ,యువజన కాంగ్రెస్ దేవరకొండ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద శెట్టి సుధాకర్, నీలం శ్రీనివాస్ యాదవ్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన ఎస్ఐ రామ్మూర్తి

కొండ మల్లేపల్లి మే 03 ప్రజా జ్యోతి: పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి.
దుందిగళ్ళ వెంకటేశ్వర్లు,ధీరవాత్ భారతి మల్లేపల్లి లో తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్నరు. వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా వారి సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే యాప్ లో నమోదు చేసి



అట్టి సెల్ ఫోన్ లను దొరికిన వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోను ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన వారు ఫోన్ వివరాలను సీఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉ ందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.
ఇప్పటివరకు కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సుమారు 40 కి పైగా సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అప్పగించమని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్ అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉ ంచుకోవడం నేరమని వారు తెలిపారు.

## కాంగ్రెస్ కి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన యేకుల సురేష్

కొండ మల్లేపల్లి మే 03 ప్రజా జ్యోతి: పార్లమెంట్ ఎన్నికలో అధిక వయస్సు, అధిక వికలాంగ్యత గల వారికి ఇంటినుండి ఓటు వేసే ప్రక్రియను ప్రభుత్వం మే 4, 5 తేదీలలో కొనసాగిస్తున్న దృష్ట నేడు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్



కార్యదర్శి యేకుల అంబేద్కర్ లు దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ లోని డి.యం కుంటలో అధిక వయస్సు, అధిక వికలాంగ్యత గల వారిని కలిసి కాంగ్రెస్ రాష్టంలో అమలు పరుస్తున్న పథకాలను వివరించారు. అదేవిధంగా రాబోయే కాలంలో దేశంలో కాంగ్రెస్ అధికారం లోకి వొస్తే చేయబోయే అభివృద్ధి గురుంచి తెలియపరిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఓటు హక్కు కలిగిన వృద్ధులకు అభ్యర్థించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు

దేవరకొండ, మే 03(ప్రజా జ్యోతి ): మండలం లోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబమైన మంద లక్ష్మయ్య ఆకాల మరణం తీరని లోటు అని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజారావు అన్నారు . ఆర్థికంగా చితికెల పడి చిన్న భిన్నమై అప్పుల పాలైన మంద లక్ష్మయ్య ఇద్దరి కుమారులకు హార్దిక భరోసా కల్పించిన బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యెకుల రాజారావు గొప్ప మనసుకు గ్రామస్తులు మరియు పార్టీ నేతలు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా కార్యదర్శి కొండ లలిత, నియోజకవర్గ అధ్యక్షులు ధర్మతేజ, నియోజకవర్గ మహిళా కన్వీనర్ సహని, నియోజకవర్గ ఇంచార్జి కామేపల్లి సైదులు, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఇంచార్జ్ వింజమూరి శేఖర్, మల్లేపల్లి మండల అధ్యక్షులు కూర శ్రీకాంత్ పార్టీ నేతలు మురళీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

- హస్తం పార్టీలో చేరిన రాష్ట్ర బిజెపి కిసాన్ సెల్ సభ్యురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి
- కాంగ్రెస్ కండువా కప్పి గుడిపాటి సైదులు ను, ఝాన్సీ రెడ్డిలను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మందుల సామెల్
- పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ దే
- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



తుంగతుర్తి మే 3 (ప్రజా జ్యోతి) తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. తాజాగా ఉ మ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శు క్రవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై విపక్షాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి అనేది కుంటుపడిందని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులను మెరుగుపరుస్తున్నానని అన్నారు. ఇప్పటికే పలు రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి పురోగతిలో ఉన్నాయని మరికొన్ని పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని, బీఆర్ఎస్ పార్టీ పతనం ప్రారంభమైందని పార్లమెంటు ఎన్నికల అనంతరం ఆ పార్టీ ఈ నియోజకవర్గంలో కనుమరుగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు ఉ త్తమ పంచాయతీ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, రేతినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి రేగటి రవి, వెంకటేష్,ఓరుగంటి సత్యనారాయణ, పోలేపాక రామచంద్రు, సుంకరి జనార్దన్,మడ్డి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,మండల నాయకులు పెద్ద బోయిన అజయ్,సోమ్లా నాయక్ వెంపటి గ్రామ అధ్యక్షులు సగ్గం నరసయ్య తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు...

- -వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం
- -భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది
- -పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు



నిడమానూరు,మే03(ప్రజాజ్యోతి): హార్వెస్టర్ మిషన్తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. పూర్వంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశు వులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్ మిషన్తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు. దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొద్దని రైతులకు వ్యవసాయాధికారులు సూచనలు చేస్తున్నారు.

-కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది
వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. పొలాల్లో తిరిగే పాములు, ఉ డుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయే ప్రమాదముంది.

-పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు...
- కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది.
-దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది.
-సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగి కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది
- మొక్కలకు 2శాతం నత్రజని(యూరియా) 4శాతం ఫాస్ఫరస్ అదనంగా అందిస్తుంది. నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

-ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి..
చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు, రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు. దీనివల్ల వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోవు. ఇలాంటి సమయంలో పశు వులను అందులో వదిలితే అటు, ఇటు తిరగడం, పొలంలో పేడ, మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది. లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి. వీలైతే మొదటిసారి రోటోవేటర్తో దున్నితే గడ్డి, కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉ ండదు.దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు, గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

-అవగాహన కల్పించని అధికారులు
వరి కొయ్యలకు నిప్పు పెట్టొద్దని అధికారులు, రైతులకు సూచనలు, సలహాలు అందించడం లేదు. అంతే కాదు అధికారులు రైతుబంధు, రైతు బీమాపై తప్ప రైతులకు క్షేత్రస్థాయిలో సలహాలు, సూచనలు అందించడం లేదు. కనీసం క్రాప్ బుకింగ్లోనైనా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సాగు వివరాలు సేకరించాల్సి ఉంటుంది కానీ రైతు వేదికలలో ఉ ంటూ రైతులను పిలిపించుకొని పంటలు నమోదు చేస్తున్నారని రైతులే చెబుతున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలు అందించాల్సిన అవసరమున్నది.

-అవగాహన లోపంతోనే కాలుస్తున్నారు-చల్లా శ్రీనివాస్రెడ్డి, రైతు, లక్ష్మీ పురం
రైతులకు అధికారులు అవగాహన కల్పించకపోవడం వల్లనే వరి పంట అనంతరం వరి కొయ్యలను కాల్చి వేస్తున్నారు. వరి కొయ్యలు కాలిస్తే వచ్చే అనర్థాలను అధికారులు ఎప్పటికప్పుడు సలహా, సూచనలు అందిస్తేనే రైతులకు మేలు జరుగుతుంది.

-కొయ్యలను తగలబెడితే దిగుబడి తగ్గుతుంది-మునికృష్ణ,మండల వ్యవసాయ విస్తరణ అధికారి
వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి. దీంతో పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుంద.

## దేశంలో మరోసారి రాబోయేది భాజాప ప్రభుత్వమే

### పెండ్లిపాకల గ్రామంలో బిజెపి శ్రేణుల గడపగడప ప్రచారం

కొండ మల్లేపల్లి మే 03 ప్రజా జ్యోతి: భారతీయ జనతా పార్టీ కొండమల్లేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నల్గొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కొరకు పెండ్లిపాకల గ్రామంలో మండల అధ్యక్షులు



బొడిగే సాంబ శివ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ కన్వీనర్ మరియు అసెంబ్లీ కోఆర్డినేటర్ నక్క వెంకటేష్ యాదవ్ వచ్చారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ రాబోవు ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.
బీజేపీ మండల అధ్యక్షులు బొడిగే సాంబ శివ గౌడ్ మాట్లాడుతూ
దేశ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని బిజెపి శ్రేణులు, కార్యకర్తలు ప్రతి గడపకు సంక్షేమ పథకాలను తీసుకువెళ్లి భాజపా గెలుపు కొరకు అహర్నిషలు కృషి చేయాలి అన్నారు. దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు..యావత్ భారత దేశ ప్రజలు అందరూ కూడా నరేంద్ర మోడి పాలన కావాలని కోరుకుంటున్నారు అని అన్నారు. ఈకార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు పాక నగేష్, యువమోర్చ జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నెల్లికంఠి గోపి, కిసాన్ మొర్చ మండల అధ్యక్షులు తారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జనం..

- -తగ్గేదే లే అంటున్న భానుడు..
- -సెగలు కక్కుతూ నిప్పులు కురిపిస్తున్న భానుడు
- -47 నుంచి 49 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరిగే అవకాశం
- -ఎండలు బాబోయ్ ఎండలు



నాంపల్లి, మే, 03(ప్రజాజ్యోతి): ఎండలు బాబోయ్ ఎండలు ఉదయం ఏడు గంటలకే ప్రజలు బయటకు రావాలంటే బెంబేలేత్తుతున్నారు. భానుడు భగభగమంటున్నాడు. సెగలు కక్కుతూ నిప్పులు కురిపిస్తున్నాడు. 1901లో నమోదైన ఉష్ణోగ్రతలు,మళ్లీ 2024 మే నెలలో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇప్పుడే..103 ఏళ్ల తర్వాత ఈ సంవత్సరం 46.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ మధ్యకాలంలో ఎప్పుడు ఇంత ఉ ష్ణోగ్రత నమోదు కాలేదని అధికారులు, ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఉక్కపోత,వడగాలులు భయంకరంగా వీస్తున్నాయి. దీంతో ప్రజలు ఇంట్లో ఉండలేక, బయటికి వెళ్లలేక సతమతమవుతూ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మరో మూడు, నాలుగు రోజులు ఉక్కపోత, వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వడదెబ్బకు కొందరు మృతి చెందారు. రాబోయే రోజుల్లో 47,49 డిగ్రీల మార్కును దాటే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. నాంపల్లి మండలంలో శుక్రవారం 44 డిగ్రీలో ఉ ష్ణోగ్రత నమోదయింది. అధిక ఉష్ణోగ్రతలు నమోదైతే పరిస్థితి ఏంటో అని అటు అధికారులు, ఇటు ప్రజలు భయానికి గురి అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి ఉ ందని చెప్పవచ్చు. అధిక ఎండలు నమోదు అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని వైద్యాధికారులు, వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ వెళ్లిన గొడుగులు తీసుకెళ్లాలని, పదేపదే నీరు తీసుకోవాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వడగాలులు వీస్తునే ఉన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో బస్సులో ప్రయాణించాలన్న బైకులపై వెళ్లాలన్న ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. మరోపక్క అధిక వేడితో పండ్లు, కూరగాయలు త్వరగా కుళ్ళిపోతున్నాయని వ్యాపారస్తులు నష్ట పోతునట్లు అంటున్నారు. ఈనెల 6 నుంచి రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని చల్లటి తీపి కబురు వాతావరణ శాఖ తెలిపింది. చల్లదనం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# కాంగ్రెస్ జనగర్జన ర్యాలీ విజయవంతం చేయాలి

నాంపల్లి, మే,03(ప్రజాజ్యోతి): మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు రాజన్న పిలుపు మేరకు నాంపల్లి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నిర్వహించే జన గర్జన ర్యాలీకి వేలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు వేలాధిగా తరలిరావాలని, విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్



రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మండల నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ జన గర్జన ర్యాలికి అధిక సంఖ్యలో పాల్గొని ఈ గెలుపుకు కృషి చేస్తారని కోరుకుంటు కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరు తరలిరావాలని కోరారు.

# ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఏకైక వ్యక్తి ప్రధానీ మోడీ

– బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేండల లక్ష్మీ నారాయణ



రుద్రూర్, మే 3 (ప్రజా జ్యోతి) : దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఏకైక వ్యక్తి ప్రధానీ మోడీ అని బీజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మి నారాయణ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బహిరంగ సమావేశంలో బీజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మి నారాయణ, కామారెడ్డి జిల్లా బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఏకైక వ్యక్తి ప్రధానీ నరేంద్ర మోడీ అని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలు లేనిపోనీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ను గెలిపించాలని వారు కోరారు. అనంతరం రుద్రూర్ గ్రామానికి చెందిన కటికే రామ్ రాజ్ తో పాటు అంబం (ఆర్) గ్రామస్తులు బీజేపి పార్టీలోకి చేరారు. వీరికి యేండల లక్ష్మి నారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బీజేపి పార్టీ అధ్యక్షురాలు అరుణా తార, బీజేపి పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, సుధాకర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, పార్వతి మురళి, కాపుగాండ్ల శ్రీనివాస్, వడ్ల సాయినాథ్, గణేష్, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజల కోసం
# నిరంతరం శ్రమించే ఏకైక వ్యక్తి ప్రధానీ మోడీ

– బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేండల లక్ష్మీ నారాయణ



కోటగిరి, మే 3 , ప్రజా జ్యోతి.. భారతదేశం కోసం ప్రజల కోసం నిరంతరం శ్రమించే ఏకైక వ్యక్తి ప్రధానీ మోడీ అని బీజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. జహీరాబాద్ పార్లమెంటరీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోటగిరి, పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బహిరంగ సమావేశంలో బీజేపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యేండల లక్ష్మి నారాయణ, కామారెడ్డి జిల్లా బీజేపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార, మాజీ జుక్కల్ ఎమ్మెల్యే గంగారం, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం బీజేపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఏకైక వ్యక్తి ప్రధానీ నరేంద్ర మోడీ అని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ ఎస్ పార్టీలు లేనిపోనీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీని మూడోసరి ప్రధానిగా భారీ మెజార్టీతో గెలిపించాలని మళ్లీ ప్రధాని కావాలని ఈ పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ను గెలిపించాలని వారు కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని బేబీ పటేల్ ఎంపీ హయాంలో 2016 లో బోధన నుంచి బీదర్ వరకు రైలు మార్గానికి పార్లమెంటులో ప్రవేశపెట్టి 2500 కోట్లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు హైవే రోడ్లు నిర్మించడానికి ఎంతగానో ఆయన సహకరించానన్నారు గ్రామాల్లో వార్డు వార్డులో సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వం నిధులు నుండి మంజూరు చేశారని ఆయన వివరించారు. కోటగిరి మహిళా మోర్చా అధ్యక్షురాలు కమ్మరి జ్యోతి నాయకులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో కోటగిరి బిజెపి మండల అధ్యక్షుడు యముల నవీన్, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాపుగాండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్యామల, కోటగిరి మహిళా మోర్చా అధ్యక్షురాలు కమ్మరి జ్యోతి, హౌ గిర్రావ్ దేశాయ్, సీనియర్ నాయకులు పుల్లల మోహన్ రావు, బిజెపి ఉమ్మడి మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీని సురేష్ షెట్కార్‌ను గెలిపించండి





కోటగిరి, మే 3, ప్రజా జ్యోతి, కోటగిరి మండలం ఎత్తోండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ తయ్యబ్ ఆధ్వర%శీ%లో గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ని గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు ఫ్రీ,10 లక్షల ఆరోగ్యశ్రీ,500 రూపాయలకు సిలిండర్ పథకాలను అమలు చేస్తుందని ఎన్నికల కోడ్ తర్వాత ఇంద్రమ్మ ఇళ్లు రెండు లక్షల రుణమాఫీ 2500 రూపాయలు మహిళలకు నెలకి ఇవ్వడం జరుగుతుందని అన్నారు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రతి ఉపాధిహామీ పథకం కింద రోజు కి కూలీ 400 రూపాయిలు అమలు చేస్తారు నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి లక్ష రూపాయలు వారి ఖాతాలో వేయడం జరుగుతుందని ఈ అన్ని పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉందని దీనికి తోడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తోండ గ్రామ సీనియర్ నాయకులు సూర్యకాంత్, బోనిగే గంగాధర్, అరుణ్ కుమార్, అగు లింగయ్య, ఇస్మాయిల్, దశరథ్, తుకారాం, సంజు, సూరి, బాబు, ఖాజా, గంగారాం, దండు సాయిలు, ఎత్తోండ గ్రామ యూత్ అధ్యక్షులు షేక్ రఫీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ పట్టణ పద్మశాలీల
# ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మే03: ఆర్మూర్ పట్టణ పద్మశాలీల ముఖ్య నాయకులు అయినటువంటి మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్, ఆర్మూర్ పట్టణ పద్మశాలీల సంఘం(8 తర్పల) అధ్యక్షులు అంబల్ల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు (8 తర్పల) అద్యక్షులు గుద్దేటి డిష్ రాము,ఆర్మూర్ నియోజకవర్గ పద్మశాలీల సంఘం అధ్యక్షులు దాసరి అనిల్,శుక్రవారం మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ విప్ అనిల్ ఈరవత్రి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్,ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్,కౌన్సిలర్లు శాల ప్రసాద్,కొంత మురళి, ఆర్మూర్ మాజీ సర్పంచ్ సదాశివ్,మాజి కౌన్సిలర్ మహమూద్ అలీ,ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు జిమ్మి రవి,అజ్జు భాయ్,రాజు భాయ్,చిట్టి రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు



రుద్రూర్, మే 3 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగుల ఇంటింటికి వెళ్ళి పోలింగ్ అధికారులు శుక్రవారం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు. రుద్రూర్ మండలంలోని రుద్రూర్, అక్బర్ నగర్, అంబం (ఆర్) గ్రామాలల్లో పోలింగ్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి రహస్య పద్ధతిలో ఓటర్ల ఇంటి వద్ద కు వెళ్లి ఓట్లు వేయించుకున్నారు. రుద్రూర్ మండల వ్యాప్తంగా 32 మంది 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. పోలింగ్ అధికారులతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నజీర్, రెవేన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది బూత్ లెవెల్ ఆఫీసర్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదు

– ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ



మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 03 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి జరగదు.దేశం కోసం ధర్మం కోసం మోడీ కోసం బీజేపి పార్టీకి ఓటు వేయాలని తెలిపారు. అమ్రద్, గొట్టుముక్కల గ్రామలలో చాయ్ పే చర్చ మరియు ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్ళి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ వినయ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఇద్దరు అంతర్గత స్నేహితులని హేద్దేవ చేశారు. ఆర్మూర్ అభివృద్ధి బీజేపీ తో సాధ్యం అని 10 వేల ఇండ్లు నియోజకవర్గంలో కట్టించే బాధ్యత తనది అని ఎమ్మెల్యే గా ఒక్క అక్రమం చేసిన అదే రోజు రాజీనామా చేస్తానన్నారు. ఎమ్మెల్యే గా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటాను అని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉండటం ప్రస్తుత పరిస్థితుల్లో అవసరం అని నిజామాబాద్ లో అరవింద్ గెలుపు తో తెలంగాణకు నిధులు ఎక్కువగా వస్తాయని కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర అభివృద్ధి నడుస్తుందని కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలు నమ్మవద్దని కేవలం మాటలు మాత్రమే చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, ముప్పడి గంగారెడ్డి, కారం సంతోష్, దారం సంతోష్,కందురి సంజీవ్, గాల్వే శ్రీకాంత్,ఓం ప్రకాష్, రమేష్, వినోద్ కుమార్,కంచెట్టి గంగాధర్, గుండారం శేఖర్, అడెందర్, సుధాకర్, హన్మాండ్లు, మురళీ, కసార్ల రాజశేఖర్, బీజేపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి
# గెలిపించాలని బూత్ కమిటీల సమావేశం



కోటగిరి, మే 3, ప్రజా జ్యోతి. బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండల్ లోని అన్ని గ్రామాల నుంచి భూత్ ఏజెంట్లతో కలిసి సమావేశాన్ని నిర్వహించిన మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అత్యధిక మెజార్టీతో సురేష్ శెట్కార్ ని గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు , మాజీ జెడ్పిటిసి పుప్పల శంకర్, మాజీ ఎంపీపీ గంధం పవన్, కుమార్, సొసైటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఎంపీటీసీ కేశ వీరేశం, ఎంపీటీసీ దోమలేఎడ్గి అన%శీ%త్ విట్టల్ , ఎంఏ హకీమ్, రాజు, ధనరాజ్, అభిషేక్ మన్సూర్, భజరంగ్ దత్తు, అన్ని గ్రామాల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

రుద్రూర్, మే 3 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలోని రుద్రూర్, అంబం తదితర గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, జమీల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ కార్యకర్తలు జోరుగా ప్రచారం



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 3 రామారెడ్డి మండల కేంద్రంలోని 86వ బూతు లో గడప గడపకు బిజెపి ప్రచార భాగంలో శుక్రవారం ప్రతి ఇంటింటా మోడీ కోసం ప్రచారం చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం చేసిన సేవలు పథకాలు చెప్పినందుకు ప్రజలు సంతోషపడ్డారు. అదేవిధంగా ప్రస్తుతం జరగబోయే ఎంపీ ఎలక్షన్ ల లో బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని ప్రజల నుంచి మంచి స్పందన ఉందని ప్రతి కార్యకర్తలు కూడా ఇలాగే గడపగడపకు బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీబీ పాటిల్ ను భారీ మెజార్టీ గెలిపించాలని ఇట్టి కార్యక్రమంలో బూతు అధ్యక్షులు పూర్ణచందర్, పోగుల నర్సింలు,కడెం ప్రశాంత్, పొట్టి గారి శివప్రసాద్, లక్కాకుల స్లోకేష్, బైండ్ల భాను, పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న
# స్వాతంత్ర సమరయోధుడు దొండి జగ్గే శివదాస్

– ఓటుతోనే చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం



ఆర్మూర్ (ప్రజాజ్యోతి ఆర్.సి) మే3: ప్రతి ఓటరు నిజాయితీతో ఓటు వేయడం ద్వారా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యానికి ఊతం ఇవ్వాలని స్వాతంత్ర సమరయోధులు ఆర్మూర్ వాసి జగ్గే శివదాస్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆర్మూర్ పట్టణానికి (పట్టుకరి)క్షత్రియ కులానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు దొండి జగ్గే శివదాస్ (93)గల వృద్ధుడు తన ఓటు హక్కును వారి స్వగృహంలో వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు దొండి జగ్గే శివదాస్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అందరూ కూడా తమ ఓటు హక్కును తప్పనిసరి వినియోగించుకోవాలని వారు సందేశాన్ని ఇస్తూ తన ఓటు హక్కుని వినియోగించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. లోకసభ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంపు దిశగా ఓటర్లకు అవగాహన కల్పించేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖను, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులను ఆయన అభినందించారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో శుక్రవారం 3, 4, 5, 6 తేదీలలో హెూమ్ ఓటింగ్ నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లాకు సంబంధించిన అన్ని శాఖ అధికారులను స్వాతంత్ర సమరయోధులు అభినందించారు. ముఖ్యంగా సమాజంలోని విద్యావంతులు, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. యువత ఓటు వినియోగించడంలో నిజాయితీని ప్రదర్శించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా విలువైనదని, దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఓటు హక్కు దేశ సంక్షేమానికి అభివృద్ధికి పునాది లాంటిదన్నారు. డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు ఒక మంచి సమాజాన్ని సృష్టిస్తుందన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే ఆధారమని స్వాతంత్ర సమరయోధుడు దొండి జగ్గే శివదాస్ అన్నారు.

# పోసానిపేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 3 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్ గ్రామంలో జహీరాబాద్ బి.ఆర్.ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని సిద్ధారపు చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేశారు.ఈ కార్యక్రమంలో నా రెడ్డి దశరథ్ రెడ్డి, ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ సుతారి నరేష్,సిహెచ్ తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టంకరి రవి, ఉపాధ్యక్షులు తెడ్డు దినేష్, సోషల్ మీడియా అధ్యక్షులు పోతుల లింగారెడ్డి, మాజీ విడిసి అధ్యక్షులు సుద్దాల లింగం, మాజీ ఉపసర్పంచ్ మేర రవీందర్, కమ్మరి బాలరాజు, పోతుల రాజేందర్, పోతుల సంజీవులు, నారెడ్డి నరసింహులు,బండి రాములు, చాకలి నారాయణ,చాకలి సురేష్, చాకలి కుబిరి, వడ్డే నరసయ్య, బెస్త పూల స్వామి, పోతుల కృష్ణ, కనుగొందుల చింటూ, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామారెడ్డిలో కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం



కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి మే 03 కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో నీ రామారెడ్డి గ్రామంలో 78 బూత్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు ముమ్మరంగా ఇంటింటా ప్రచారాన్ని కొనసాగించారు. అదేవిధంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే పనుల గురించి, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుతం అమలవుతున్న పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ప్రజలతో మమేకమై కష్టనష్టాలను తెలుసుకుంటూ వారికి కావలసిన సహాయ సహకారాలకు తెలుసుకోవాలని పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో గత వారం రోజుల నుండి గడప గడపకు ప్రతి బూత్ స్థాయి లెవెల్ ఇన్చార్జిలతో ప్రచార కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల గంగరాజం, మాజీ ఎంపీటీసీ యాదగిరి, నామాల రవి, చాత్రాబోయిన బాలయ్య, రాములు,నోముల గోపి,ఎండి రాహుఫ్,రాజాగౌడ్, లక్కాకుల శేఖర్, హెూలీ మామ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుపై దూరదృష్టి ఉన్న నేతగా ప్రధాని మోదీ

* ప్రజల దృష్టి మరల్చడానికి అబద్ధపు మార్ఫింగ్ వీడియోలను ప్రతిపక్షాలు సృష్టించారు
* ఫేక్ వీడియోస్ సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి
* ప్రధాని మోడీ ఆటోగ్రాఫ్ అడిగిన అమెరికా అధ్యక్షుడు జో బిడెన్
* ప్రధాని మోదీని మై బాస్ అని పొగిడిన రష్యా ప్రధానమంత్రి



**జహీరాబాద్, 03 మే, ప్రజా జ్యోతి న్యూస్ )** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కరువు, ప్రజల్లో అశాంతి తీవ్రం అయ్యాయని పొంగులేటి సుధాకర్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యదర్శి, తమిళ నాడు ఇన్చార్జి ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎంపీ ఎన్నికలో మీరందరూ నరేంద్ర మోడీ రూపంలో ఒక కుటుంబ సభ్యునిగా బిజెపి అభ్యర్థి ప్రతినిధిగా కమలం గుర్తును ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లి బిజెపి ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకు లకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశ్హారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇంతింతై వటుడింతై ఆకాశమంతై అన్నట్లు పార్టీ ఎదిగిన తీరును చూసి జీవించుకోలేక ప్రతి పక్షాల్లో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, ఇతర ప్రతిపక్షాలు దేశ వ్యాప్తంగా ఇండియా అలయన్స్ పేరుతో ఒక కూటమిగా ఏర్పడి వాళ్ళలో వారికే ఎలాంటి సఖ్యత లేక ప్రధానమంత్రి ఎవరో తెలియని పరిస్థితిలో నరేంద్ర మోడీపై బురద చల్లే భాగంగా, ప్రజల దృష్టి మళ్లించి వర్గాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టే పనిలో భాగంగా అబద్ధపు మార్ఫింగ్ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిందని దుయ్యబట్టారు. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా విమర్శలు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ ఫేక్ వీడియోస్ సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు దేశంలో మత సామరస్యాన్ని భంగం కల్పించే పెద్ద నేరమని వారన్నారు. సాక్షాత్తు దేశ హోంశాఖ మంత్రి ఫేక్ వీడియో సృష్టించారని, ఇది క్షమించరాని నేరమని దీనిపై సమగ్ర విచారణ జరగాలని వారు డిమాండ్ చేశారు. నేను జీవించి ఉన్నంతకాలం ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ రిజర్వేషన్లను బంద్ చేయడం జరగదని స్వయాన ప్రధానమంత్రి మోడీ మొన్న జరిగిన జహీరాబాద్ ఎన్నికల ప్రచార సభలో అన్నారని వీరు గుర్తు చేశారు. దేశ ప్రధాని మోడీ భారతమాత ప్రతిష్టను ప్రపంచ పటంలో ఇనుమడింపజేసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఒక సామాన్య టీ స్టాల్ వ్యాపారిగా పేదరికం అంటే ఏమిటో తెలిసే వాడిగా, 140 కోట్ల మంది దేశ ప్రజలు తమ కుటుంబ సభ్యులుగా భావించే వ్యక్తిగా మా దేశ ప్రధానిగా ఉండడం మన అందరి అదృష్టం అని వారు తెలిపారు. భారతదేశ ప్రధానిగా మోదీ ఉండటం బిజెపి వారికే కాదు మొత్తం దేశానికే గర్వకారణం అని వారు అన్నారు. ఇవన్నీ మనము చెప్పే మాటలు కావని రష్యా అధ్యక్షుడు, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షుడు ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్ కావాలని అడిగిన సంఘటనను దీనికి నిదర్శనం అని వారన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇలాంటి గొప్ప పేరు బహుశా ఏ ప్రధానికి రాలేదని చెప్పక తప్పదని వారన్నారు. ప్రపంచ దేశాలకు దిశా దశ చూపించే విధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారంటే వారి పరిపాలన విధానాన్ని ప్రపంచ దేశాలు కూడా గుర్తించారని అది భారత దేశానికే గర్వకారణం అని వారన్నారు. ఒక ఎంపీ సీటుతో జర్నీ ప్రారంభించిన బిజెపి పార్టీ ఇప్పుడు నాలుగు వందల సీట్లకు పైగా గెలిచే స్థితిలో ఉందంటే దానికి ముఖ్య కారణం ప్రధాని మోడీ అందిస్తున్న సబ్కా సబ్కా వికాస్ వల్లే సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే పార్టీగా.. దేశ భవిష్యత్తుపై దూరదృష్టి ఉన్న నేతగా ప్రధాని మోదీకి దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారు గుర్తు చేశారు. తెలంగాణలోని పదిహేడు స్థానాల్లో 15 వరకు గెలిచి తీరుతామని వారు దిమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ప్రబారి సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఏక్ నాథ్ పాటిల్, సిద్దాపురం అరుణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, సుధీర్ బండారి నియోజకవర్గ మండల అధ్యక్షులు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రఘునందన్ గెలుపు కోసం భాజపా ముమ్మర ప్రచారం



**కొల్చారం ప్రజాజ్యోతి :** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ కోరారు.మండల పరిధిలో ని కిష్టాపూర్ లో శుక్రవారం నాడు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వివరించారు. అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాతురి దయాకర్ గౌడ్, కిష్టాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జి వడ్ల చంద్ర శేఖర్, బూత్ అధ్యక్షులు ఎంచర్ల శేఖర్ యాదవ్, ప్రధానకార్యదర్శి ఎంబరి శేఖర్, బిజెపి నాయకులు జుర్రు సంతోష్, గోపాల్, అక్కేమ్ మల్లేశం, ధర్మయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో నీలం మధుగెలుపు ఖాయం



**చిన్నకోడూర్, మే3 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయమని మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు వాసవి మల్లేష్ అన్నారు. రామునిపట్ల గ్రామంలో ప్రచారం చేస్తూ నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేసిన గతంలో చేసిన కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు చేతుగుర్తుపై వేసి మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించలన్నారు. కార్యకర్తలు నీలం మధు గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వాసరి అజయ్ నాయకులు కట్కూరి బాబు పాల్గొన్నారు.

## ముంబై నగరంలో తెలుగు నవల ఆవిష్కరణ

**జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ )** ముంబై నగరంలోని ఐటిఎం విద్యాసంస్థల ప్రాంగణంలో బుధవారం రోజునా ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ మహారాష్ట్ర వారు ఘనంగా సాహిత్య సదస్సుల్ని నిర్వహించడం జరిగింది. అందులో పూణే వాసి, తెలంగాణ వాస్తవ్యుడు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల్లనికి చెందిన యం. రాజేష్ ఖన్నా రచించిన కుయిలి- ఓ ధీరవనీత అనే నవల ఆవిష్కరించబడింది. ఈ నవల రాజేష్ ఖన్నా ప్రచురించిన నవలల్లో ఐదవది.అవిష్కరణ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఈ సమాజంలో శ్రీమంతుల చేతిలో ఆమాయకులు, శ్రీవారి చేతిలో ఆడవారు నిత్యం ఏదోరకమైన అణచివేతకి గురౌతూనే ఉన్నారని, వారిలో చైతన్యం, స్పందించే గుణం, ప్రశ్నించేతత్త్వం కేవలం చదువు ద్వారానే సాధ్యం అవుతుందని, సాహిత్యం అందులో ప్రధానపాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. రాజేష్ ఖన్నా ఇప్పటి వరకు రాసిన రచనలు ముద్రిత నవలలు ప్రేరణ, నవవధువు ప్రేమకథ, కేయా ది వారియర్, కుయిలి- ఓ ధీరవనీత, వేశ్యావాటికలో వేదశాస్త్రి.అముద్రిత నవలలు ఆవిరౌతున్న అమ్మ, అంతర్మథనం, నగ్నాశ్రువులు, ఎడారి నావ, దారి చూపిన బాటసారి, నగ్న పాదాలు, అర్ధాంగి మనసు, శ్రీవారి పరిణయం, కుయిలి, ఇన్స్పెక్టర్, నవవధువు ప్రేమకథ-రెండో భాగం, నవవధువు ప్రేమకథ-మూడో భాగం,రేపటి యోధులు,గురిచెదిరిన గురువు ఇంకా కొన్ని మిని నవలలు.కథలు వందకు పైగా (జాగృతి, సహరి, దిక్సూచి, మనోహరం, ఇంకా పలు పత్రికలల్లో ప్రచురించబడ్డాయి.కవితలు దాదాపు నూట యాభై (కొన్ని పత్రికల్లో ప్రచురించబడ్డాయి)నాటకాలు కాకోలు, సంసిపోతున్న సంస్కృతి.సామాజిక మాధ్యమాల్లో రచనలు ప్రతిలిపి, స్టోరీ మిర్రర్.

## బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కి భారీ మెజారిటీతో గెలిపిద్దాం

* జోరుగా కమలం పువ్వు ఊపందు కుంటున్న ఇంటింట ప్రచారం



జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ కేంద్ర ఫారిధిలో రంజోల్ లో శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది జహీరాబాద్ పట్టణ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బిబి పాటిల్ కి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి కోరడం జరిగింది. భారత దేశాన్ని విశ్వ గురువుగా చేసే సత్తా గలిగిన నాయకుడు నరేంద్ర మోడీ అని ప్రపంచ దేశాలు సైతం భారత్ ని చూ సి గర్వపడుతున్నదని అలాంటి నాయకత్వం నరేంద్ర మోడీ బలపరిచిన జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ని గెలిపించాలని ప్రతి ఒక్కరికి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిషేక్ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహకారదర్శి సుధీర్ బండారి, పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలెంకర్ సంతోష్, ఉపాధ్యక్షులు అప్పం శ్రావణ్, పూల సంతోష్, అర్చన శారుడా, ఉమారాణి, కుంచారం శోభారాణి, వి కుసుం, తడారి నారాయణ, నల్ల శ్రీనివాస్ రెడ్డి, రిషబ్, సీఎం శ్రీనివాస్, సాయి దుర్గేష్, బోడ రాజు, నరేష్, మోహన్, వెంకట్ సాయి, టేకూరి వెంకట్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుంచి ఎంపిటిసి దేశెట్టి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరిక




**జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ నియోజకవర్గల పరిధిలో జాతీయ రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం సుమారు 11 వెయ్యిల కోట్లకు పైగా నిదులు మంజూరు చేయించి, ఏడాదికి 5 కోట్ల ఎంపీ ల్యాడ్స్ నిధులను క్రమం తప్పకుండా 7 అసెంబ్లీ నియోజకవర్గలకు సమాన స్థాయిలో పంపిణీ చేసి అభివృద్ధి పనులకు తోడ్పాటు అందించి గతంలో ఎప్పుడు లేని విధంగా ఒక ఎంపీగా ప్రత్యక్షంగా ఇన్ని వెయ్యిల కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయించిన ఘనత పార్లమెంట్ సభ్యుడు, జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ కె దక్కుతుందని గుంజేటి ఎంపిటిసి, బీజేపీ నాయకులు దేశెట్టి పాటిల్ తెలిపారు. బుధవారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ కేంద్రమైన పట్టణంలోని మహీంద్రా కాలనిలో గల ఎంపిటిసి దేశెట్టి పాటిల్ వ్యక్తిగత కార్యాలయంలో జహీరాబాద్ మండలంలోని బుచ్చినెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇతర పార్టీలకు చెందిన పలువురు గుంజేటి ఎంపిటిసి, జిల్లా బీజేపీ నాయకులు దేశెట్టి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ముడవసారి విజయం సాధిస్తే జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందడం ఖాయం అని, బిబి పాటిల్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధికార ప్రతినిధి మడుపతి విరే శ్, గోపన్ పల్లి రవికాంత్, శ్రీకర్ మడివాల, కంటన్ రమేష్, కంఠాన్ శ్రీనాథ్, ఖాసింపూర్ నర్సింలు, శంభుని శ్రీనివాస్, శంభుని జగదీష్, శంభుని నర్సింలు, తర్లపల్లి రవి కుమార్, వడ్ల శివరాజ్, కె నర్సింలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



నాయకులు మల్లికార్జున్

**జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ )** 2009 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సురేష్ షెట్కార్ పార్లమెంట్ నియోజకవర్గ లను సమూలంగా అభివృద్ధి చేశారు. జహీరాబాద్ నుంచి హైదరాబాద్ కు రోజువారీగా వ్యాపారాలు, పనులు, ఉన్నత విద్య కోసం వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ బస్సుల కొరత కారణంగా అనేక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 2012 సం రంలో అప్పటి కేంద్ర రైల్వేమంత్రి అయిన మునియప్పన్ గారితో ప్రత్యేక విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ నుంచి వయ జహీరాబాద్ మీదుగా బీదర్ వరకు ఇంటర్ సిటీ ట్రైన్ ను తెచ్చి ప్రయాణికుల ఇబ్బందులను దూరం చేసిన ఘనత సురేష్ షెట్కార్ దే అని జహీరాబాద్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బౌగి మల్లికార్జున్ తెలిపారు. గురువారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది పట్టణంలోని 16 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ కు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తుకు ఓటు వేసి సురేష్ షెట్కార్ గెలిపించా లని ఓటర్లతో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మల్లిఖర్జున్ బౌగి మాట్లాడుతూ ఎంపీగా షెట్కార్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, మహేష్ కుమార్, గురుచరణ్, విజయ్ కుమార్, సిద్దు, సాయితేజ, నాగరాజు, బాలాజీ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగ బిఆర్ఎస్ నేతల ప్రచారం



**జగదేవపూర్, మే 3(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ నాయకులు ఎంపి ఎన్నికల ప్రచారం వినూత్న రీతిలో చేపడుతున్నారు. ఉదయమే ఉపాధి పనులకు వెళ్లడంతో నేతలు పనుల వద్దకే వెళ్లి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం జగదేవపూర్ మండలంలో మునిగడప, మందాపూర్, పలుగుగడ్డ గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మునిగడప చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల కరపత్రాలను కూలీలకు ఇచ్చి ప్రచారం చేశారు. గడ్డపార బట్టి మట్టిని తవ్వి మట్టి తట్ట లేపి ట్రాక్టర్ లో పోస్తూ ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల గురించి వివరించారు. అందరిని ఆత్మీయంగా పలకరిస్తూ కారుకు ఓటేసి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్ లను పంపిణీ చేసి వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ఉదయం, సాయంత్రం ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు.

**వెంకట్రామిరెడ్డిని ఆశీర్వదించండి**

ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించండి అని పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గుండా రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనిలే తప్ప ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నయా పైసా అభివృద్ధి జరగలేదన్నారు. ఆరు గారెంటీల పేరిట ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కేసీఆర్ హాయాంలోనే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో నెంబర్ వన్ స్థాయికి చేరుకుందని వివరించారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి తన సొంత ఖర్చులు వంద కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందించడంతోపాటు సామాజిక కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు బాలలక్ష్మీ ఐలయ్య, యాదవ రెడ్డి, రాజేశ్వరి రవి, బిక్షపతి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, నాయకులు బుద్ద నాగరాజు, సుధాకర్, దర్శనం మల్లేశం, శ్రీహరి, భాను పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేర్యాల ప్రజాజ్యోతి :** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం ముందు జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ మాట్లాడుతూ.. 1959 మే 3న ఢిల్లీ కాన్పూర్ లో భగత్ సింగ్, చేగువేర ఆశయం కోసం ఏర్పడిన అటువంటి యువజన సంఘం అఖిల భారత యువజన సమాఖ్య ,హక్కుల సాధనకై ఆవిర్భవించి నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి హక్కులని సాధించడం జరిగిందని, 65వ వార్షికోత్సవాల సందర్భంగా భగత్ సింగ్ గ్యారెంటీ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని దేశంలో యువతను విస్మరించి మతోన్మాదం పేరుతో పాలన కొనసాగిస్తున్నా ఈ మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని నిస్సహాయ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం వుంది, స్విస్ బ్యాంక్ లో దాచిన నల్ల నల్ల ధనాన్ని వెలికి తీస్తానని చెప్పినటువంటి మోడీ ఇప్పటివరకు దాని ఊసే లేదని విమర్శించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తూ కార్మిక చట్టాలను మారుస్తూ శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయి గంజాయి,మద్యం మత్తులో యువత పెడదారిన పడుతూ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నారు. ఇప్పటికైనా యువత మేలుకొని పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, భీమనపల్లి వరలక్ష్మి, ఏఐవైఎఫ్ మండల నాయకులు తవుసుపల్లి భిక్షపతి, గడ్డి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మే 25,26 తేదీలలో జహీరాబాద్‌లో సిఐటీయూమే జిల్లా కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

* సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్
* సమావేశాల కరపత్రాల విడుదల



**జహీరాబాద్, మే 03( ప్రజా జ్యోతి న్యూస్ )** సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియూ ) సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశాలు జహీరాబాద్ పట్టణంలో 2024 మే 25, 26 తేదిలలో జరుగుతున్నాయని ఈ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. ఇట్టి సమావేశాలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఐటియూ జిల్లా నాయకత్వం తో పాటు రాష్ట్ర నాయకులు కూడా హాజరు కావడం జరుగుతుంది. 1970లో సిఐటియూ ఏర్పడ్డప్పటి నుండి నేటి వరకు ఐక్యత పోరాటం నినాదంతో అనేక కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి భారీ మధ్యతరహా పరిశ్రమల నుండి మొదలుకొని అసంఘటిత కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మిక చట్టాల అమలు, చట్టాల పరిరక్షణ, దేశ సమైక్యత, సమగ్రత కోసం సిఐటీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు .జహీరాబాద్ టౌన్ తో పాటు జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గ సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటి సమావేశాలలో గత కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించు కోవడం జరుగుతుంది, కావున ఈ సమావేశాలను కార్మికులు, శ్రేయోభిలాషులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమలు, రంగాల నాయకులు సందీప్ రెడ్డి, నారాయణ, సంజీవ్, శివరామ రావు, మణిక్ ఉన్నారు.

## మాదిగలంతా బిజెపి వైపు లేరు



**చిన్నకోడూర్ మే3 (ప్రజాజ్యోతి):** మాదిగలంతా బిజెపి వైపు ఉన్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ అనడం విడ్డూరంగా ఉందని, రామునిపట్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కట్కూరి గోపాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధి రామునిపట్లలో ఆయన మాట్లాడుతూ మండలంలోని మాదిగలు బిజెపి వైపు ఉన్నారని చెప్పే అధికారం ఆయనకు ఎవరు ఇచ్చారన్నారు. మాదిగలు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కారు గుర్తుకు ఓటేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల పెద్ద లక్ష్మణ్,కర్రె పోచయ్య, నల్వాల నర్సింలు, కర్రే శిల్పరాజ్, కట్కూరి శ్రీనివాస్, గణేష్ పాల్గొన్నారు.

## ఎదురుగా వస్తున్న బైక్ ఢీ..ఒకరు మృతి

**జగదేవపూర్:** ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని తిగుల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కందుకూరి వెంకటేశం (45) అనే వ్యక్తి ప్రజ్ఞాపూర్ లో బార్ రెస్టారెంట్లో పని చేస్తున్నారు. కాగా శుక్రవారం తన పెళ్లి రోజు కావడంతో భార్య పిల్లలతో గ్రామంలోనే శివాలయంలో ఉదయం పూజలు చేశారు. అనంతరం 11 గంటల సమయంలో బైక్ పై ప్రజ్ఞాపూర్ వెళ్తున్న క్రమంలో తిగుల్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న బైక్ వేగంగా వెంకటేశం బైక్ ను ఢీకొట్టడంతో దీంతో వెంకటేష్ బైక్ కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఎదురుగా వచ్చిన బైకిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి.

## ఉద్యోగులు పోస్టల్ బ్యాలట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

-ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంను పరిశీలించిన ట్రైనీ అదనపు కలెక్టర్ ఉమా హారతి

తాండూర్ మే 3 ప్రజా జ్యోతి : లోక్ సభ సాధారణ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఇట్టి అవకాశంను సదివినకు చేసుకునేందుకుగాను



ఈనెల 5 నుంచి 8 వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల నెం.1 ఉన్నత పాఠశాల సాయిపూర్ నందు పని ఏర్పాట్లు చేశామని చేవెళ్ళ లోక్ సభ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి తాండూరు ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వ నెంబర్ వన్ ఉన్నత పాఠశాల తాండూర్ లో (వివిఫ్ సి )ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేసామని చెప్పారు. ఫారం నంబర్ - 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు అందరూ కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పరిశీలించిన వారిలో డిప్యూటీ తాసిల్దార్ విజయేందర్, ఆర్ఐలు ఇతర సిబ్బంది ఉన్నారు.

## మోత్కూర్ హైస్కూల్లో జరుగుతున్న మరమత్తు పనులను పర్యవేక్షించిన ఎంఈఓ

దోమ మే 3 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ని హైస్కూల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం లో భాగంగా జరుగుతున్న



మరమత్తు పనులను దోమ మండల విధ్యాధికారి, మోత్కూర్ గ్రామ ప్రత్యేక అధికారి హరిశ్చందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బాలరాజు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత,స్కూల్ చైర్మన్ రేణమ్మ,పంచాయితీ సెక్రటరీ రాములు, కాంగ్రెస్ నాయకులు ఆనంద్,షబ్బీర్,గోపాల్, రాఘవేందర్ రెడ్డి,మొగులయ్య,దండు వెంకటయ్య,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందుతాయి

బషీరాబాద్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్,

బషీరాబాద్ మే 03 ప్రజా జ్యోతి
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బషీరాబాద్ మండలం కోర్విచెడ్ గని,గ్రామంలో శుక్రవారంరోజు చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డని గేలిపించాలిని మండల్ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు వడ్డే



శ్రీనివాస్ ఇంటింటికి తిరుగుతు హస్తం గుర్తు ఓటు వెసి గేలిపించాలని ప్రచారం చేయడం జరిగింది, ఈ సదర్భంలో ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు వడ్డె శ్రీనివాస్ మాట్లాడుతూకేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే గ్రామాలు పట్టణాలు ఇంకా అభివృద్ధి చెందుతాయని అన్నారు, రాష్ట్రంలో ఆరు గ్యారంటీ స్కీమును ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తారని, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితము చేయడం జరిగింది, 200 యూనిట్ కరెంటు ఉచితంగా, ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా 10 లక్షల ఉచిత, 500 కు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగింది, వచ్చే ఆగస్టు 15న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు, కాబట్టి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు చేయడం జరుగుతుంది ఇప్పుడు జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో గడ్డం రంజిత్ రెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మా రాష్ట్ర అంబన్న, విజయ్, వీరన్న, అంబు, అప్పి, కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న భాజపా

కొడంగల్ మే 3 ప్రజా జ్యోతి న్యూస్
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కొడంగల్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తు కొడంగల్ పురపాలికలో జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్ టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేష్ తో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తూ డీకే అరుణమ్మకు భారతీయ జనతా పార్టీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో భాజాపా నాయకులు, బూత్ అధ్యక్ష కార్యదర్శులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అతుల్ కుమార్ అంజన్ మరణం దేశ రైతాంగానికి నిరుపేదప్రజలకు తీరని లోటు

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్

కొడంగల్ మే 3 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో అతుల్ కుమార్ అంజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించినా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంఅతుల్ కుమార్ అంజన్ మే మూడో తారీకు వేకువజామున మూడు గంటల 20 నిమిషాలకు మరణించారు. ఇటీవల అనారోగ్యంతో సంవత్సర కాలం పాటు బాధపడుతున్నారు. ఈరోజు ఉదయం ప్రైవేట్ హాస్పిటల్ లో మరణించారు. అతుల్ కుమార్ అంజన్ విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో క్రియాశీలకమైన పాత్ర నిర్వహించారు. వారిది కమ్యూనిస్టు పార్టీ కుటుంబం. అతుల్ కుమార్ అంజన్ తండ్రి డాక్టర్, తల్లి టీచర్గా పని చేసారు. 1970 దశకంలోనే ప్రతిష్టాత్మకమైన లక్నో యూనివర్సిటీలో అధ్యక్షుడిగా ఎన్నికై 2 సంవత్సరాల కాలం పని చేశారు. 1978లో పంజాబ్ రాష్ట్రంలో లూధియానాలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడిగా ఎన్నికై రెండు పర్యాయాలు కొనసాగారు. అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా, భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడిగా సుదీర్ఘకాలం కొనసాగారు. విద్యార్థి దశలోనే అతుల్ కుమార్ అంజన్ నాయకత్వంలోప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లలో, కాలేజీలలో ఒకే రకమైన విద్యను విద్యార్థులకు అందించాలి ఎలాంటి తేడా ఉండటానికి వీల్లేదు అంటూ బెనారస్ నుండి డెహ్రాడూన్ వరకు సైకిల్ యాత్ర నిర్వహించారు. డెహ్రాడూన్ లో ధూన్ స్కూలుని గెరావ్ చేయటం వల్ల పోలీసు లాటి దెబ్బలకు తీవ్రంగా గాయపడ్డారు. జాబ్ లేదా జైల్ అన్న డిమాండ్ పై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థి యువకుల ఆందోళనలో అతుల్ కుమార్ అంజన్ ప్రముఖమైన పాత్ర నిర్వహించారు. అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ స్వామినాథన్ కమిషన్ లో సభ్యుడిగా కొనసాగారు. వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడికి 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని చేసిన డాక్టర్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని సుదీర్ఘకాలం దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాన్ని నిర్మించటంలో కీలకమైన పాత్ర వహించారు. మంచి వక్తగా ఐక్య ఉద్యమాలలో పోరాటాలలో పలువురిని ఇట్టే ఆకర్షించేవాడు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కావాలని రైతుల రుణ మాఫీ చట్టం కావాలని ప్రధానమైన ఈ



డిమాండ్లపై సాగిన ఉద్యమాలలో అగ్రగామి పాత్ర వహించారు .రైతు వ్యతిరేక మూడు కేంద్ర చట్టాలను కేంద్ర పాలకులు మోడీ రైతాంగానికి క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకునే అంతవరకు మడిమె తిప్పని పోరాటంలో క్రియాశీలకంగా పని చేశారు. అనారోగ్యంతో గత సంవత్సరం కాలంగా బాధపడుతూ ఈరోజు చనిపోయారు . అఖిల్ కుమార్ అంజన్ గారికి జోహార్లు వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు భీమేష్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, అనిల్, భీమ్నా నాయక్, శివ నాయక్, రమేష్, గోపాల్, సంజు, పాండ్యా, సంతోష్, నరేష్, రవి, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ధేయంగా నవాబుపేట్ మండల నాయకులు గడపగడప నా ప్రచారం.

నవాబుపేట్ మే 3 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల పరిధిలోని అత్తాపూర్, పూలపల్లి, నారెగుడా





గ్రామాలలో శుక్రవారం ఉదయం నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ.., కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు ప్రతి ఒక్కరికి వివరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.
అందు నిమిత్తమై చేవెళ్ల నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పేదల పెన్నిదని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా భావించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు. సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని చెప్పారు. రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రతి నాయకుడు అందరూ పని చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కర్ణం రఘు నవాబుపేట్ అంబేద్కర్ సంగం అధ్యక్షుడు ఆనందం మహిళా నాయకురాలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో కాంగ్రెస్ కు మరింత పెరిగిన ఆదరణ...

రంజిత్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్న ప్రజలు..

పరిగి, మే 03 : (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పరిగి మండలంలోని రంగంపల్లి, పెద్ద మాదారం, గ్రామాల్లో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తరపున పరిగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగంపల్లి మాదారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీ ల





గురించి ప్రజలకు వివరించి మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన్న గారి పరశురాం రెడ్డి, పరిగి మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ట్రెజరర్ శశిధర్ రెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, జిల్లా కార్యదర్శి రాంచందర్, రాజేందర్ రెడ్డి, కృష్ణయ్య, శేషి రెడ్డి, వీరారెడ్డి, హనుమంతు, రాజేందర్, మాదారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింలు, ఆనందం, సాయిరాం, మైపాల్, జంగయ్య , శివాజీ, శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో దేశాన్ని అగ్రభాగాన నిలపడమే మోదీ లక్ష్యం: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మే03 (ప్రజాజ్యోతి):
2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రభాగన నిలపడమే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమనీ చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ ను కలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉ ఒదన్నారు.తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు.రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటూ..తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుగల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.మార్నింగ్ వాక్



లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**గూడూరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎంపీపీ**

**రూ.లక్ష యాభై వేల రూపాయలతో టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

కొత్తూరు మే 03 (ప్రజా జ్యోతి)
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని అని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి





అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో గూడూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం మూడు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నమెంట్ లో మొత్తం ఆరు జట్లు పాల్గొననున్నాయని వారికి టీ షర్ట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంపీపీ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు.క్రీడాకారులు గెలుపోటములను ఒకే విధంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పద్మారావు,మాజీ సర్పంచ్ లు బ్యాగరీ సత్తయ్య, కాట్నా రాజు,రవి నాయక్,మాజీ ఉపసర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, సదానంద్,జయేందర్ రెడ్డి, బొకుల రాజు,వెంకటేష్,రవి నాయక్,శ్రీశైలం, శ్రీరాములు, రాములు గౌడ్,దయ్యాల పాండు,సలీం, మధుసూదన్ రెడ్డి,నరేందర్,విశాల్,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి సిపిఐ రామకృష్ణ

శేరిలింగంపల్లి,మే03 (ప్రజాజ్యోతి):
శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ భుములు



అన్యాక్రాంతం అవు తున్నాయి ప్రభుత్వానికి చాలా సార్లు వినతి పత్రాల ద్వారా తెలియజేశాము అని సిపిఐ రామకృష్ణ తెలిపారు. కనీసం అన్యాక్రాంతం భూముల వైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న ఆఫీసర్లు.. 10/10/23. రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం లో వివిధ గ్రామాల నుంచి వలస వచ్చినటువంటి ఇల్లు లేని నిరుపేదలను. ఫోటోతో కూడిన జాబితాను 1600 మంది వి ర్యాలీగా వచ్చి గత ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. శేరిలింగంపల్లి ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి సోషల్ ఎకనామిక్ సర్వే చేయిస్తారని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటికీ ఐదారు నెలల్లో గడిచినప్పటికీ సోషల్ ఎకనామికల్ సర్వే చేయలేదు. తక్షణమే సోషల్ ఎగైనమికల్ సర్వే చేయించాలని ఎలక్షన్ తర్వాత సర్వే చేయకపోతే తమరి ఆఫీసు ముందు పెద్ద ఆందోళన కార్యక్రమం ఉంటుందని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే వెంకట స్వామి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్ డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాసిం ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే సుధాకర్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జెట్టి శ్రీనివాస్ డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి ఏఐటియుసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు కొండల్ ఇజ్జత్ నగర్ శాఖ కార్యదర్శి వెంకటేష్ సహాయ కార్యదర్శి దేవేంద్ర యాదవ్ ఆఫీస్ పెట్ కార్యదర్శి మనోహర్ ఆదిత్య నగర్ కార్యదర్శి బినారాయణ వెల్కమ్ నగర్ కార్యదర్శి చంద్రమ్మ కృష్ణ బాలు.ముఖ్య కార్యకర్తలు వివిధ బస్తీల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ విజ్ఞాన సమితి తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

తెలుగు సంవత్సరాది ఉగాది నుండి ఉగాది వరకు వ్రాయబడింది
రాష్ట్రంలోనే మొదటి తెలుగు క్యాలెండర్ : వెంకట స్వామి
పలు విశ్వకర్మ సంఘాల హాజరు

కుత్బుల్లాపూర్ మే 3(ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్రంలోనె ఎక్కడలేని విధంగా తెలుగులో ఉగాది నుండి ఉగాది వరకు ఈ క్యాలెండర్ రాయడం జరుగుతుందని క్యాలెండర్ రచయిత వాస్తు జ్యోతిష్యులు మేడారం వెంకటస్వామి తెలియజేయడం జరిగింది. ఆల్విన్ కాలనీ ఆఫీసులో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ విజ్ఞాన సమితి ఆవిర్భవించింది విశ్వకర్మల కు సంస్కృతి సంప్రదాయాల పట్ల పూర్తి అవగాహన కల్పించి వారి హక్కులకై పోరాడే విధంగా ఈ యొక్క సంస్థ పని చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ విశ్వకర్మల అభ్యున్నతికై విశ్వకర్మ విజ్ఞాన సమితి పనితీరు చాలా బాగుందని అభినందించారు. తెలంగాణ వైద్యరత్న అవార్డు గ్రహీత సత్యనారాయణ చారి మాట్లాడుతూ ఇంత పెద్ద వయసులో కూడా మేడారం వెంకటస్వామి విశ్వకర్మల అభ్యున్నతికై పనిచేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక రామాచారి షంషీగూడ నరసింహ చారి కనకాచారి శివాజీ చారి భాస్కరాచారి శైలేష్ చారి దురుశెట్టి విద్యాసాగర్ భగవంతచారి ప్రముఖ చారి, రమణాచారి గురురాజు చారి నారాయణ చారి సుధాకర్ చారి వడ్ల బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.



# తమ్ముడూ.. బీజేపీ నీకేం తక్కువ చేసింది?

- కష్టకాలంలో ఆదుకుని టిక్కెట్ ఇచ్చింది
- సంజయన్న ఎన్నో ఇబ్బందులను అధిగమించి టిక్కెట్ ఇప్పించిన విషయం మర్చిపోయావా?
- సంజయన్నను ఓడించడానికి పొన్నం చేస్తున్న కుట్రలో పావు కావొద్దు
- పొన్నంవల్ల నాన్న పడ్డ క్షోభను మర్చిపోయినవా?
- కరీంనగర్ నుండి హుస్నాబాద్ పారిపోయి ప్రవీణ్ రెడ్డికి అన్యాయం చేసిన ప్రభాకం
- బీజేపీతోనే నీకు రాజకీయ భవిష్యత్తు
- బొమ్మ శ్రీరాంకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ హితవు



**ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో:** "తమ్ముడు శ్రీరాం...బీజేపీ నీకేం తక్కువ చేసింది. కష్టకాలంలో అక్కున చేర్చుకుంది. బండి సంజయన్న నీ కోసం ఎన్నో ఇబ్బందులను అధిగమించి నీకు టిక్కెట్ ఇస్తే కాంగ్రెస్లో కి వెళ్లాలనుకోవడం న్యాయమా? బండి సంజయన్న బంపర్ మెజారిటీతో గెలుస్తారని సర్వేలు తేల్చడంతో ఆయనను ఓడించడానికి పొన్నం ప్రభాకర్ నిన్ను పావుగా వాడుకోవాలని చూస్తున్నడు. పొన్నం మహా మోసగాడు. నాన్న బొమ్మ వెంకన్న హుస్నాబాద్ లో ఎర్రజెండాను ఓడించి కాంగ్రెస్ ను బలోపేతం చేస్తే... కుట్ర చేసి అక్కడి నుండి ఎములాడ పంపించి ఓడించిన మోసగాడు పొన్నం ప్రభాకర్. దయచేసి ఆయన ట్రాప్ లో పడొద్దు."అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ తన తమ్ముడు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తికి హితవు పలికారు. శుక్రవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో సీనియర్ నేత ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. "దేశమంతా ప్రధాని మోదీ గాలి వీస్తోంది. అబ్ కి బార్ 400 పార్ .. ఫీర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. కాంగ్రెస్ నేతలు సైతం మోడీ నాయకత్వం కోరుకుంటున్నారు. బండి సంజయ్ కి భారీ మెజార్టీ వస్తుందని అన్ని సర్వే రిపోర్టులు చెబుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బండి సంజయ్ ను ఓడించడానికి రకరకాల కుట్రలు చేస్తున్నారు. బీజేపీ నేతలపైనా ఒత్తిడి తెస్తున్నారు."అని మండిపడ్డారు. అందులో భాగంగానే హుస్నాబాద్ బీజేపీ నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి కాంగ్రెస్ పార్టీ గాలం వేస్తోందన్నారు. కష్ట కాలంలో బొమ్మ శ్రీరామ్ ను బీజేపీ పార్టీ అక్కున చేర్చుకొని అసెంబ్లీ సీటు ఇచ్చిందన్నారు. బొమ్మ శ్రీరామ్ కష్టాన్ని గుర్తించి అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ ఎన్నో ఇబ్బందులు, ఆంటకాలు వచ్చినా అధిగమించి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించారని గుర్తు చేశారు. "దురదృష్టవశాత్తు మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో మా తండ్రిని ట్రాప్ చేసి మోసం చేసి క్షోభకు గురిచేసినట్లే తమ్ముడు బొమ్మ శ్రీ రామ్ ను కూడా ట్రాప్ చేస్తోంది. కరీంనగర్ లో డిపాజిట్లు దక్కవని తెలిసి వద్దించిన విస్తరిలా ఉన్న హుస్నాబాద్ కు పారిపోయి గెలిచి అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని మోసం చేసిండు. ఇప్పుడు బండి సంజయన్నను దెబ్బతీయడానికి నిన్ను పావుగా వాడుకుంటున్నరు. నిన్ను బలిపశువును చేస్తున్నరు. తమ్ముడూ%ా% నీకెంతో రాజకీయ భవిష్యత్తు ఉంది. బీజేపీలోనే నీకు భవిష్యత్తు ఉంది. విద్యావంతుడైన బొమ్మ శ్రీరామ్ కాంగ్రెస్ ట్రాప్ లో పడొద్దని విజ్ఞప్తి చేస్తున్నా అని తెలియజేశారు..

## భారతదేశాన్ని కంటికి రెప్పలా
# కాపాడుతున్న నాయకుడు నరేంద్ర మోడి

- బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి





**జ్యోతి నగర్ ,(ప్రజాజ్యోతి ),మే 3:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేల పెద్దపల్లి బిజేపి పార్టీ ఎంపి అబ్యర్ధి గోమాస శ్రీనన్న గెలుపుకోసం కందుల సంధ్యారాణి ప్రచారాన్ని చేపట్టారు. ఉదయం ఎన్టీపీసీ వాకర్స్,మనిసిపాలిటి కార్మికులని మరియు వర్తక వ్యాపారులనీ కలిసి ఓటుని అబ్యర్ధించారు.నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చి, పెద్దపల్లి పార్లమెంట్ బిజేపి పార్టీ అబ్యర్ధిగా పోటీచేస్తున్న గోమాస శ్రీనన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అనంతరం అంతర్గాం మండలం పొట్యాల గ్రామ ఉపాధి హామీ కూలీలతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు.. భారతదేశాన్ని నరేంద్ర మోడీ కంటికి రెప్పలా కాపాడుతున్నారని అన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రతీ ఒక్కరికి ఉచితంగా వ్యాక్సిన్ అందించి ఆదుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి అందుతున్న పథకాల గురించి వివరించారు. గ్రామాలల్లో ప్రజలకి ఉపాధి కల్పించాలనే ఉద్యేశ్యంతో ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఆరు గ్యారంటీల అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ది వచ్చేలా ప్రజలు ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు. పెద్దపల్లి బిజేపి పార్టీ పార్లమెంట్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న గోమాస శ్రీనివాస్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారిని కోరారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,బానాల స్వామి బిజేపు నాయకులు బరుపటి నారాయణ,దర్మాజి సుదర్శన్,వేల్పుల్ శ్రీదర్,బోడకుంట మల్లేష్,కందుల సత్తయ్య,ఉదయ్,బొంతు రఘు,రాంబాబు, జుల్ల విజయ్, దబ్బేట కమలాకర్,గోషిక రమేష్,శక్తి కేంద్రం ఇంచార్జ్ ఇధునూరి చిరంజీవి, పైతరి రాజు, బూత్ అధ్యక్షులు తిరుపతి సత్యనారాయణ, కొండపల్కల నరేష్, ఈదునూరి శ్రీకాంత్, పల్లికొండ శ్రీనివాస్, చల్ల నవీన్, మేకల మహేందర్, గొట్టే నవీన్ తదితరులు పాల్గోన్నారు..

# సజావుగా కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధం

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మే -03:** లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో లిపెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జూన్ 4వ తేదీన లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపైఅధికారులకు పలు సూచనలు చేశామని అన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు, కౌంటింగ్ ఏజెంట్లకు కల్పించాల్సిన సౌకర్యాలను సిద్ధం చేస్తున్నామని, కౌంటింగ్ కవరేజ్ కోసం మీడియా వారికి ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం వద్దకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎం యంత్రాలను పటిష్ట బందోబస్తుతో తీసుకొని వస్తామని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద చేయాల్సిన భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించామని, సీసీ కెమెరాలు, భారి కేడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, కౌంటింగ్ కేంద్రం వద్ద కేంద్ర బలగాలు, రాష్ట్ర ఆర్మ్డ్ ఫోర్స్, పోలీసులతో మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నా మని, పార్కింగ్ సౌకర్యం, ఫైర్ సెక్యూరిటీ మొదలగు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అంటే కాంగ్రెస్‌కు భయం

- మోడీ దేశానికి శ్రీడి
- బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ప్రధానమంత్రి ఎవరిని చేస్తారు?
- అవినీతి పరులకు కాంగ్రెస్ అడ్డా - మోడీతోనే దేశం అభివృద్ధి
- బీజేపీ నాయకుడు డాక్టర్ చెన్నమనేని వికాస్



**కథలాపూర్, మే 3(ప్రజాజ్యోతి):** మోడీ అంటే కాంగ్రెస్‌కు భయం అని అందుకే ఎలాగైనా అధికారంలోకి రావాలని మోడీ, షా పేరిట ఫేక్ వీడియోలు ప్రసారం చేస్తున్నారని దానిని ప్రజలు నమ్మవద్దని బిజేపి నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రాజారాం తండా, పెగ్గేర్ల, తాండ్రియాల, గంభీర్పూర్ గ్రామాల్లో బండి సంజయ్ కు మద్దతుగా నాయకులతో కలిసి ఓట్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ దేశాభివృద్ధికి శ్రీడీ అని అన్నారు. దేశం, ధర్మం, అభివృద్ధి మోడీతోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మూడసారి దేశ ప్రధాని మోడీనేనని ఐదు వందల సంవత్సరాల దేశ ప్రజల కల భవ్య రామమందిరాన్ని నిర్మించి దేశ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశంలో మళ్లీ మోడీ వస్తె కేడీ గాళ్ళకు బేడీలు పడుతాయని దొంగలందరూ ఒక్క కూటమిగా ఏర్పడ్డారని ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఎవరు ప్రధానమంత్రి అవుతారో తెలియని పరిస్థితి అని, అవినీతి రహిత పాలనకోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. ఇక బిఆర్ఎస్ కు ఓటు వేస్తే ఎవరిని ప్రధానమంత్రిని చేస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కాళీ అవుతోందని త్వరలో (కెఆర్ఎస్) కాలి రాష్ట్ర సమితిగా మారుతోందని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన అభివృద్ధికి బిఆర్ఎస్ చేసినట్లుగా పేరు పెట్టుకుంది అని అన్నారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ భీమారపు సంపత్, జిల్లా నాయకులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వరావు, ఎద్మల వినోద్ రెడ్డి, బద్రి సత్యం, బండ అంజయ్య,గాంధారి శ్రీనివాస్, ధర్మపురి జలంధర్, మల్యాల మారుతి, వెంకటేష్, విష్ణు, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల్లో కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు



**మెట్ పల్లి ప్రతినిధి మే 03 ( ప్రజా జ్యోతి) :** వాడవాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు సారధ్యంలో శుక్రవారం పట్టణంలోని గోల్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి కి మద్దతుగా భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జువ్వాడి నరసింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిస్తేనే నియోజక వర్గం అన్ని రంగాల్లో రాణిస్తుందని, అభివృద్ధి చెందుతుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు జట్టిలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాండ్ల యాదవ్, కౌన్సిలర్ యమా రాజయ్య, పూదరి నర్సాగౌడ్, బర్ల సాయన్న, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, జెడ్పిటిసి కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, కొమిరెడ్డి లింగారెడ్డి, కోర్టు సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్గం గంగాధర్, ఆడేపు రమణ,కొమిరెడ్డి శేషు, ఇమామ్ షకీల్, జట్టి లక్ష్మణ్ బండి నాగరాజు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పై
# అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- బీజేపీ నేత రాణి రుద్రమదేవి పై జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక - శివకుమార్ గౌడ



**జమ్మికుంట, మే 3 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర పాలకుల చేతుల్లో పార్లమెంట్ సాక్షిగా గాయాలపాలై, తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడానికి సిద్ధపడిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై బిజెపి నాయకురాలు రాణి రుద్రమదేవి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆమె పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి రేణుక - శివకుమార్ గౌడ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ట్రావెల్ యజమాని నుండి విలువైన కారు ని తీసుకున్నారని, గ్రైనేట్ కాంట్రాక్టు నుండి నగదు తీసుకున్నారని, ఎన్ టి పి సి నుండి డబ్బులు తీసుకున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నేత రాణి రుద్రమదేవి ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభాకర్ గౌడ్ ను ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం భావ్యం కాదని వారు మండిపడ్డారు... భవిష్యత్తులో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి
# టీ జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**మెట్‌పల్లి ప్రతినిధి మే 03 ( ప్రజా జ్యోతి) :** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మెట్ పల్లి పట్టణంలోని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జాకీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాఫీజ్ నదీమ్, చాంద్, మాజీద్, జుబేర్, హమీద్, అప్సర్, ఖయ్యూం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1,50,000
# నగదును పట్టుకున్న ఎస్ఐ చిరంజీవి

**మెట్‌పల్లి ప్రతినిధి మే 03 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి పట్టణంలో శుక్రవారం పాత బస్టాండ్ ప్రాంతంలో మెట్ పల్లి ఎస్ ఐ చిరంజీవి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లేని నగదు 1,50,000 లు సీజ్ చేసి ఎలక్షన్ సెల్ వాళ్ళకి అప్పగించడం జరిగిందని ఎస్ ఐ చిరంజీవి తెలిపారు.



# పక్కాగా ఎన్నికల ఏర్పాట్లు

- ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ పోలింగ్ స్టేషన్లకు కేటాయింపు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ
- ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షణ





**కరీంనగర్, మే 2, (ప్రజాజ్యోతి):** పకడ్బందీగా ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నికల సాధారణ పరిశీలకులు అధికారి అమిత్ కటారియా పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, చొప్పదండి, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల్లోని పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ అలాట్ చేశామని పేర్కొన్నారు. మొత్తం 5496 బ్యాలెట్ యూనిట్స్, 2740 కంట్రోల్ యూనిట్స్, 3069 వీవీ ప్యాట్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అదనంగా ఈవీఎంలను అందుబాటులో ఉంచున్నామని పేర్కొన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఒక మెడికల్ టీం ఏర్పాటుతోపాటు టెంట్లు, గ్రీన్ కార్పెట్లు, తాగునీరు ఇతర ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు, ఆయా పార్టీల నాయకులు మడుపు మోహన్, కొమురయ్య, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, పలువురు అధికారులు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్

- వృద్ధులు, వైకల్యం కలిగిన దివ్యాంగులకు సదుపాయం





**రాజన్న సిరిసిల్ల, మే 3, (ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో హెూం ఓటింగ్ శుక్రవారం ప్రారంభమైంది. జిల్లాలో ఈ నెల 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు అధికారులు హెూం ఓటింగ్ కు అవకాశం కల్పించారు. ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కు పైబడి వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. జిల్లా పరిధిలోనీ వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం వచ్చింది. ఒక్కో బృందం లో ప్రిసైడింగ్ అధికారి,సహాయ ప్రిసైడింగ్ అధికారి, మైక్రో ఆబ్జర్వర్, పోలీస్ అధికారి, వీడియో గ్రాఫర్ లు మొత్తం 5 మంది ఉంటారు. అధికారిక వాహనంలో వీరు ఇంటింటికీ ఎన్నికల సామగ్రితో వెళ్లి హెూమ్ ఓటింగ్ అవకాశం కల్పిస్తారు. ఇంటి వద్ద సాధారణ పోలింగ్ కేంద్రం మాదిరి ఏర్పాటు చేస్తారు. అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఓ తాత్కాలిక ఓటింగ్ కంపార్ట్మెంట్ ను ఏర్పాటు చేస్తారు. ఓటరు దానిలోకి లోకి వెళ్లి బ్యాలెట్ పేపర్ పైన తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. ఆ తర్వాత బ్యాలెట్ పేపరును చిన్న కవరు (ఫామ్ 13బీ)లో ఉంచి ఎన్నికల అధికారికి ఇవ్వాలి. ఓటు ధ్రువీకరణ పత్రం ఫామ్ 13ఏ పైన సంతకం చేయాలి. ఆ రెండు ఫామ్‌లను పెద్ద కవరులో వేసి, ఓటును సీల్ చేస్తారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 9 మంది దివ్యాంగులు, 51 మంది వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వేములవాడ నియోజకవర్గం లో 215 మంది దివ్యాంగులు, 62 మంది వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రాల్లో..**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటెషన్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిరిసిల్ల గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది, వేములవాడ లోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 97 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## భద్రాచలంలో వడగండ్ల వాన..

భద్రాచలం, మే 3, ప్రజా జ్యోతి

వారం రోజులుగా భానుడి ప్రతాపంతో బెంబేలెత్తుతున్న భద్రాచలం ప్రజలకు శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా వాతావరణం చల్లబడి, వడగళ్ల వాన





కురవడంతో ఉపశమనం లభించింది. ఉదయం నుండి నిప్పులు చెరిగిన బానుడు వల్లన తీవ్ర ఇబ్బందులకు గూరైనా ప్రజలు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాతావరణం ఒక్కసారిగా మాది పోవడం తో ఊపిరి పీల్చుకున్నారు. ఈదురు గాలులకు పట్టణంలో చాలా చోట్ల కరెంటు స్తంభాలు ఒరిగిపోయి,విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో ఫుట్ పాత్ లపై దుకాణాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులు ఇబ్బంది పడ్డారు.

## మైనారిటీ బాలికల గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి :

స్థానిక మైనార్టీ గురుకుల బాలికల కళాశాల యందు ఇంటర్మీడియట్ 2024-2025 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ షేక్. బిపాషా తెలియజేశారు. ఈ కళాశాలలో




మొదటి సంవత్సరం ఎం.పీ.సీ, బై.పీ.సీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని, ఈ కళాశాలలో కార్పొరేట్ కళాశాలకు ధీటుగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ఉచిత, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, ప్రతి ఒక్క విద్యార్థిని ప్రత్యేక శ్రద్ధతో కూడిన శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నీట్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్ లకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ సంవత్సరం పరీక్షా ఫలితాలలో మొదటి సంవత్సరం ఎం.పీ.సీ నందు టి.శ్వేతకు 464/470 రాష్ట్రస్థాయి ర్యాంకుని సాధించారని, సెకండియర్ ఎం.పీ.సీ.లో ఎండి. హీనా కౌసర్ 963/1000, బైపీసీ లో షేక్. ఫరహ 960/1000 అధిక మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం తమ పిల్లల పదవ తరగతి మెమో, ఒరిజినల్ కుల, ఆదాయ సర్టిఫికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డు తో పాటు, ఐదు పాస్ ఫోటోలతో, కేవస్సీ రోడ్డు నందు గల తమ కళాశాలలో ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సంప్రదించాలని, ఇతర సమాచారం కొరకు 9581786989, 8919403948 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి

### – డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి :

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 4 తేదీన కొత్తగూడెంలో జరిపే బహిరంగ సభను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ..ఖమ్మం



పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల శాసనసభ్యులు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ అభ్యర్థులు పాల్గొనున్నారని, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కోండం వెంకన్న, జడ్పీటీసీ సభ్యులు బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, అయిత గంగాధర్, ఎస్వీఆర్కె ఆచార్యులు, పైడిపల్లి మనోహర్, అడ్వకేట్ శివారెడ్డి, చింతా నాగరాజు, చాంద్ పాషా, కందుకూరి రాము, దారా చిరంజీవి, పాబోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టిలో పడి బాలుడు మృతి

పెనుబల్లి, మే 03 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామానికి చెందిన ధర్మసోత్తు కిరణ్ కుమారుడు నికిల్ సాయి(3) చిన్నబాబు ఆడుకుంటూ ఇంటిముందు ఉన్న నీటి వరలు (తొట్టి)లొ పడి శుక్రవారం ఉదయం 9 గంటలకు చనిపోయాడు. మృతదేహం ను పంచనామా జరుపుటకు పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ఆధారగా వియం బంజర ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రోళ్లపాడు ప్రాజెక్టుకు మోక్షం కలిగేనా

### –ఓసిల పేరుతో వినాశనం పంటలకు ఆధారమైన ప్రాజెక్టులపై నిర్లక్ష్యం

టేకులపల్లి, మే 2, ప్రజాజ్యోతి:

మండలంలోని రోళ్లపాడు ప్రాజెక్టును గత ప్రభుత్వం బిఆర్ఎస్ శంకుస్థాపన చేసి శతాబ్ది కాలం అవుతున్న ఇప్పటివరకు పట్టించుకున్న



నాథుడే లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు ఆరోపించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోళ్లపాడు ప్రాజెక్టు ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించే విధంగా గతంలో శంకుస్థాపన చేసి ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తర్వాత ఆ ప్రాజెక్టును డిజైన్ చేసుకొని తన నియోజకవర్గమైన పాలేరుకు తీసుకెళ్లాడని విమర్శించారు.

ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం జరుగుతున్న అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడక పోవడం ఏమిటని ప్రశ్నించారు. మరల ఎమ్మెల్యే గా గెలిచిన కోరం కనకయ్య ఈసారైనా ప్రాజెక్టు గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అడుగుతారా అనేది అనుమానంగా ఉందన్నారు. 2018లో సీతారామ ప్రాజెక్టు రోళ్లపాడు ప్రాజెక్టుపై ఆందోళన చేసిన, శంకుస్థాపన గురించి నిలదీసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, టేకులపల్లి మండల కార్యదర్శి అయిన తనతో పాటు మరో 10 మందిపై కేసు నమోదు చేసి అక్రమంగా జైల్ లో నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పంటలకు సుక్క నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోళ్లపాడు ప్రాజెక్టు తీసుకువచ్చి రైతుల కాళ్లు కడుగుతామని చెప్పి ప్రగల్భాలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రాజెక్టు నిధులను రిలీజ్ చేయించుకొని పరిస్థితుల్లో ఉన్నారని విమర్శించారు. గతంలో రూ. 8 వేల కోట్ల నిధులు సరిపోవడం లేదని, మరల రూ. 13 వేల కోట్లకు పెంచి కనీసం పట్టించుకునే పరిస్థితిలో కూడా లేరని ఆరోపించారు. ఒకపక్క ఓసీల పేరుతో టేకులపల్లి నాశనం చేస్తూ మరొక పక్క రోళ్లపాడు ప్రాజెక్టు నీళ్లు వ్యవసాయానికి అందించకుండా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. టేకులపల్లి మండల పరిరక్షణకు రోళ్లపాడు ప్రాజెక్టు కట్టే వరకు పోరాటాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రోళ్లపాడు ప్రాజెక్టును పూర్తిచేసి ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించి, రైతాంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జోగ సతీష్, నాగరాజు, మోహన్, వెంకటేష్ విష్ణు, శంకర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఈవీఎంల యంత్రాల మొదటి దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి మే 3 ప్రజాజ్యోతి.

లోకసభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏఆర్ఓ లు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 2200 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో ఉన్న వైరా సెగ్మెంట్ బ్యాలెట్ యూనిట్లు, మిగులు బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 3941 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెండు అదనపు బ్యాలెట్ యూనిట్లతో పాటు 25 శాతం బఫర్ బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి, శనివారం సాధారణ పరిశీలకులు సమక్షంలో రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు. అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 355 పోలింగ్ కేంద్రాలకు 888 బ్యాలెట్ యూనిట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 725 బ్యాలెట్ యూనిట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 268 పోలింగ్ కేంద్రాలకు 670 బ్యాలెట్ యూనిట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్



కేంద్రాలకు 630 బ్యాలెట్ యూనిట్లను, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు 735 బ్యాలెట్ యూనిట్లను, మొత్తంగా 3648 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నెల 5, 6 తేదీల్లో ఇవిఎం ల కమీషనింగ్ చేపట్టనున్నట్లు, కమీషనింగ్ ప్రక్రియకు ఏజెంట్లను పంపాలన్నారు. శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ చేపట్టినట్లు, ఇట్టి విషయమై ఏజెంట్లను పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ లు బి. సత్యప్రసాద్, ఆదర్శ్ సురభి, ఎం. రాజేశ్వరి, జి. గణేష్, ఎల్. రాజేందర్, పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల తహశీల్దార్ రాంబాబు, ఈడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల సిబ్బంది ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి మే 3 ప్రజా జ్యోతి.

ఎన్నికల విధుల సిబ్బంది ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి, శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ జారీ, ఓటింగ్ అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రఏర్పాట్లు, ప్రవేశం, నిష్క్రమణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు కేంద్రంలో ఉన్నది లేనిది అడిగి తెలుసుకుని, వారికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురించి వివరించారు. రెండేసి కౌంటర్లు ఏర్పాటుచేసినట్లు, అవసరమైతే కౌంటర్లు పెంచి, త్వరితగతిన ఓటింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన చర్యలను తీసుకోవాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సహాయ రిటర్నింగ్



అధికారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని ఆదరించి, కాంగ్రెస్ కే జై కొడదాం...!

### – సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి
### – అందరికీ లబ్ధి కలిగేలా పథకాల అమలు: పొంగులేటి ప్రసాద్ రెడ్డి
### – పెనుబల్లిలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రోడ్ షోకు విశేష స్పందన

పెనుబల్లి, మే 03, (ప్రజాజ్యోతి): ప్రజాసేవ కోసం లోక్ సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి



అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వీ ఎం బంజర రింగ్ సెంటర్ లో అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాటలతో వాళ్లు ఇంతకాలం మోసం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పోటీ చేసిన తనను ఇక్కడి ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకున్నారని.. అలాగే రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జాతీయస్థాయిలో మన గళం



వినిపించేలా అన్న నిలబడతారని అభయమిచ్చారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం.. అన్నింటినీ అమలు చేసే చర్యలు చేపట్టిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజా సంక్షేమ పాలన అందుతో%శ%దని వివరించారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఎంపీగా నిరంతరం ప్రజలతోనే ఉండి సేవలు అందిస్తానని కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మత తత్వ బీజేపీని, ప్రజలను మరచిన బీఆర్ఎస్ ను నమ్మొద్దని అన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం తథ్యం

### – ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

పాల్వంచ, మే 03, ప్రజాజ్యోతి :

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఈసారి బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయం తథ్యమని ఆ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని నాగారంలో ఖమ్మం పార్లమెంటు బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావుని



గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరును కలుసుకొని నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం కోసం హామీలను ఇస్తూ మరో సారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, మండల నాయకులు నాగేశ్వరరావు, రవి, భాను, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, గంధం నాగేంద్ర ప్రసాద్, గంగపూరి దుర్గాప్రసాద్, వల్లపు మురళి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం ..

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 03, ప్రజాజ్యోతి :

జిల్లా లో తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు . ఈ మేరకు కలెక్టర్ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా సూచనలు చేశారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని పేర్కొన్నారు. దాహం వేసేంతవరకు వేచిచూడడం మంచి సూచిక కాదని



తెలిపారు. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలి వెళ్లవద్దనీ, వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరించారు. బయటకు వెళ్లేప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను వినియోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీ- యాలు, ఉప్పు కలిపిన పండ్ల రసాలను తీసుకోవాలి అని ఆమె తెలిపారు . అధిక నీటి కంటెంట్ ఉన్న సీజనల్ పండ్లు, కూరగాయలను తినాలి.

సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది అని, గొడుగు, టోపీ, టవల్ వంటి ఇతర సాంప్రదాయ పద్ధతుల్లో తలను ఎండ వేడి నుంచి రక్షించుకోవాలి. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు బయటకు రావద్దు అని కలెక్టర్ తెలిపారు. బయటకు వచ్చిన తగినన్ని జాగ్రత్తలు అవసరమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్లో చేరిన టిడిపి నేత టిడిపి మైనారిటీ నేత యాకూబ్ .

కారేపల్లి, మే 3, ప్రజా జ్యోతి: సింగరేణి మండలానికి చెందిన టిడిపి సీనియర్ నేత మైనార్టీ నాయకుడు కారేపల్లి టౌన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాకూబ్ అలీ వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నో సంవత్సరాలుగా టిడిపి పార్టీలో చనుకైనా కార్యకర్తగా పనిచేయడంతో పాటు పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న యాకూబ్ పార్టీ లో అనేక సేవా కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పార్టీలో చేరికకు దోహదం కలిగించాయన్నారు. వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తో గతంలో పరిచయాలు ఉండటంతో పాటు మైనార్టీ వర్గాలకు అండగా నిలబడతాడని నమ్మకం కలిగిందన్నారు. పార్టీలో అందరి నాయకుల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముస్లిం మైనార్టీ వర్గాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి దరిచేరేలా ఎమ్మెల్యే కృషి చేస్తారని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. టిడిపి పార్టీలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## బీజేపీ నాయకులు ఆపతి రామారావు ఇంటింటా ప్రచారం..

తల్లాడ, మే 3 (ప్రజా జ్యోతి న్యూస్):

ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు శుక్రవారం మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో విస్తృతంగా



ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, రిజర్వేషన్లు మార్చే ప్రసక్తేలేదని తెలిపారు. కొంతమంది వీటిపై దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని మానుకోవాలని హితవు పలికారు. కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి తాండ్ర వినోద్ రావు గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యల్లంకి సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించండి

### మోసకారి కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెప్పాలి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి

కాంగ్రెస్ మోసపూరిత ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు మోసపోయారని, మళ్లీ దేవుళ్ళ మీద ప్రమాణాలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మే స్థితిలో





ప్రజలులేరని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం చింతలపల్లి, వంజరపల్లి, కృష్ణానగర్, సంగెం, కుంటపల్లి, కాట్రపల్లి, వేంకటాపూర్ గ్రామాలు, గీసుగొండ మండలం వంచనగిరి, శాయంపేట, ఊకల్, మరియాపురం, గంగదేవిపల్లి, కొనాయిమాకుల, గీసుగొండ, రాంపూర్, గట్టుకిందిపల్లి, బాలయ్యపల్లి, మనుగొండ, చంద్రయ్యపల్లి గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, బిజెపిలకు గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండు ఒక్కటేనని, తెలంగాణ ద్రోహం చేసే ఆ పార్టీలను రాష్ట్రంలో లేకుండా చేయాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. మంచి మనిషి మన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కండువ కప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రజా జ్యోతి.

పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణ బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మండల అధ్యక్షుడు దగ్గు విజేందర్ రావుతో పాటు దుబ్బాక నటరాజ్ ,పొట్లపెల్లి సుధాకర్ రావు, దగ్గు మాధవరావు,



కొక్కిరాల సంపత్ రావు, పోలినేని విజేందర్ రావు, కొదటి బాపురావు, దగ్గు రమేష్ రావు, దగ్గు రవీందర్ రావు, దగ్గు దిలీప్ రావు, దగ్గు ప్రేమ్ చందర్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నుండి 50 మంది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న , మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, పరకాల పట్టణ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం...

### - రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్

మనోహరాబాద్, మే 3 ( ప్రజా జ్యోతి ) మండలంలో నేటి నుంచి బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు హాజరై ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ఉదయం 7 30 గంటల నుంచి బిజెపి ప్రచారం మొదలవుతుందని రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. కళ్ళకల్, కూచారం, మనోహరాబాద్ మండల కేంద్రంలో బిజెపి ప్రచార కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు తో పాటు ప్రచారం కు నాయకులు కార్యకర్తలు విచ్చేసి ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని. రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు తెలిపారు.



## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

ఉండనుంది. రూ.200 రుసుంతో రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. మే 15 నుంచి 27 వరకు 'దోస్త్' వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. జూన్ 3న మొదటి దశ సీట్ల కేటాయింపు.. జూన్ 4 నుంచి 10 లోపు సెల్ఫ్ రిపోర్టుకు అవకాశం కల్పించారు. రూ.400 రుసుంతో జూన్ 4 నుంచి 13 వరకు సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్ నిర్వహించనున్నారు. జూన్ 4 నుంచి 14 వరకు సెకండ్ ఫేజ్ వెబ్ ఆప్షన్లు ఉంటాయి. జూన్ 18న రెండో దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. జూన్ 19 నుంచి 24 వరకు సెల్ఫ్ రిపోర్టుకు అవకాశం కల్పించారు. జూన్ 19 నుంచి 25 వరకు 'దోస్త్' మూడో దశ రిజిస్ట్రేషన్ ఉండనుంది. రూ.400 రుసుంతో మూడో విడత రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించారు. జూన్ 19 నుంచి 25 వరకు మూడో దశ వెబ్ ఆప్షన్లు ఉంటాయి. జూన్ 29న మూడో దశ సీట్ల కేటాయింపు జరుగుతుంది. జులై 8 నుంచి డిగ్రీ కళాశాలల తరగతులు ప్రారంభమవుతాయి.

## దేశ రాజ్యాంగానికి , ప్రజల మధ్య శాంతియుత సహజీవనానికి, ప్రమాదంగా పరిణమించిన మోడీ బిజెపిని ఓడించండి

### జాగో (మేలుకో) తెలంగాణ- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ( టి ఎస్ డి ఎఫ్ ) బస్సు యాత్ర, నిర్మల్ అంబేద్కర్ చౌక్ వద్ద సభ.

నిర్మల్ మే 3 ( ప్రజా జ్యోతి )

ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశ సంపదను అదాని,అంబానీ తదిత పెట్టుబడిదారులకు అప్పగించి భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడెసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధి ని గాలికి వదిలి అధికారం కొరకు విద్వేషాలు రెచ్చగొడుతూ, సమాజాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోడిని గద్దె దించాలన్నారు. పదేళ్ల మోడీ ప్రభుత్వం చేసిన అన్ని వాగ్దానాలలో విఫలమైంది అని వివరంగా విశ్లేషించి చెప్పారు. ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడిని ఈ ఎన్నికలలో గద్దెదించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. జాగో తెలంగాణా, తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక సభలోమురళి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్ లను ఎత్తివెస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల ను వసూలు చేశారు. తెలంగాణకు ఇచ్చింది నామమాత్రం. కార్పొరేట్ల అప్పులను రద్దు చెయ్యడం ద్వారా 16 లక్షల కోట్ల ను అదాని,అంబానీ లాంటి కంపెనీలకు పదా సంపన్నులకు దొచిపెట్టరన్నారు.రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడిని ఒడించాలన్నారు. నైనాల గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కి ప్రమాదకరంగా పరిణమించిన మోడీని ఓడించాలి అన్నారు. సమానత్వ వ్యతిరేకి, అసమానత్వాన్ని అంతులేనంతగా పెంచినటువంటి మోడీని గద్దె దించాలి అన్నారు.

గుడిలో ఉండాల్సిన దేవుడిని మోడీ బిజెపి, వీధులలోకి లాగి ప్రజల మధ్య విభజనను విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారు. శాంతియుత భారత సహజీవనాన్ని విచ్చిన్నం చేస్తున్నారన్నారు. సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని, 70 లక్షల విదేశీ నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పెదలకు ప్రతి కుటుంబానికి 15 లక్షలు పంచుతానన్న మోడి హామి ని మరిచారన్నారు. బిసిల జనణన చెపట్టడం లేదన్నారు.

పి శ్రీనివాస్ న్యూ డెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలను తిరుగుతూడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీల్లో బానిసలుగా మోడీ మార్చారన్నారు. మోడీ కార్మిక వర్గానికి రైతులకు పేద ప్రజలకు వ్యతిరేకిగా మారిందన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రొఫెసర్ లు కె.లక్ష్మినారయణ, ప్రొ"పద్మజాషా, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, ఎన్నారై రాయదాస్, నంది రామయ్య ( మాస్ లైన్ రాష్ట్ర నాయకులు) కే లక్ష్మి ( ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి), రామ లక్ష్మణ్, కే వెంకట టీజేఎస్ ), స్వదేశ్ , బోర్రయ్య , కల్పన ,నిర్మల,స్వరూప,శ్రీకాంత్,శ్రీను, గౌతమ్




స్వామి ( తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ) అయ్యప్ప నాయకులు, మంగ, హరిత, జ్యోతి ,అరుణ, రాజు, విజయ్ ( కళాకారులు గౌస్, రాము, అంజి, వినయ్, శివ, అనేకమంది రైతులు, ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయబరేలి బరిలో రాహుల్



మొదటిపేజీ తరువాయి..

రాబర్ట్ వాద్రా ఉన్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు ఎంపిక కావడంతో రాయ్ బరేలీ నుంచి ఈ సారి రాహుల్ పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీ నుంచి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ పోటీకి దింపింది. అయితే ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆమె



ఎందుకనో దూరంగా ఉన్నారు. మరోవైపు అమెథీ నుంచి కిశోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. ఈ రెండు స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లకు శుక్రవారం చివరితేదీ కావడంతో రాహుల్ నామినేషన్ వేశారు. వయోనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ మరోసారి అక్కడి నుంచే పోటీచేశారు. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ పూర్తయ్యింది. ఇకపోతే చాలకాలం తరవాత గాంధీయేతరులకు అమేథీలో టిక్కెట్ ఇచ్చారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకా చెప్పాలంటే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం జోరుగా సాగింది. ఈక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తేలుతుందని ఈ సంధ్భంగా ఆయన స్పష్టం చేశారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీ నుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషయం గాంధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు.అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు. ఇక అమేఠీ నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే.. 2019లో ఇదే స్థానం నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ... స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. సిఎం రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలీకి వెళ్లారు. శుక్రవారం రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి ముఖ్యమంత్రి రాయ్‌బరేలీకి వెళ్లారు

## ఎమ్మెల్సీ దండే విట్టల్‌కు హై కోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మె ల్సీ అభ్యర్థిగా అప్పట్లో నామినేషన్ దాఖలు చేశారు. రాజేశ్వర్ రెడ్డి కి తెలి యకుండానే చివరి క్ష ణంలో తన సంతకం ఫోర్జరీ చేసి నామి నేషన్ ఉపసంహరిం చుకున్న ట్లు తప్పుడు పత్రాలు తయారు చేసి ఎన్నికల అధికారులను భూకాయించి తప్పుదోవ పట్టిం చారు. దీంతో పత్తి రెడ్డి రాజేశ్వ ర్ రెడ్డి తాను నామినేషన్ ఉప సంహరించుకోలేదని, అధికారు లకు చెప్పినప్పటికీ వినకుండా ఎన్నికల అధికారులు తన నా మినేషన్ ఉపసంహరణను ఆమోదించారని, దీంతో పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టు ను ఆశ్రయించారు. దండేవిటల్ ఎన్నికపై సవాల్ చేస్తూ హైకోర్టు లో 2022 జనవరి లో పిటిషన్ దాఖలు చేశారు. తన సంతకం ఫోర్జరీ చేసి ఉప సంహరించుకు న్నట్లు దండె విట్టల్ వర్గీయులు తనను ఎన్నికల బరిలో లేకుం డా చేశారని, దీని పై పూర్తిస్థా యి విచారణ జరిపి ఆయన ఎన్నికను రద్దు చేయాలని హైకో ర్టును ఆశ్రయించారు. ఇన్నేళ్లు గా హైకోర్టు విచారణ జరిపి సరై న సాక్షాధారాలు లభించడంతో హైకోర్టు సంచలన తీర్పు వెలు వరించింది. శుక్రవారం ఎమ్మెల్సీ దండే విట్టల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు వెలువరించింది.



### ఎమ్మెల్సీ దండె విట్టల్ ఎన్నిక మొదటి నుంచి వివాదమే

ఉమ్మడి ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్ ఎన్నిక మొదటి నుంచి వివాదా స్పదంగానే మారింది. గతంలో స్థానికల సంస్థల నుంచి ఎమ్మె ల్సీగా తుడుందెబ్బ నాయకులు ఒక ఆదివాసి మహిళను రంగం లోకి దింపారు. ఆ మహిళా అ భ్యర్థికి ఉమ్మడి జిల్లాలోని పలు వురు గిరిజన ఎంపీటీసీ సభ్యు లు, జెడ్పిటిసి సభ్యులు, మండ ల అధ్యక్షులు పూర్తిగా మద్దతు పలికారు. గెలుపు దిశగా అడు గులు వేస్తున్న తరుణంలో కొంద రు ఆదివాసి గిరిజన నాయకు లు దండే విట్టల్ దగ్గర పెద్ద మొత్తం లో ముడుపులు స్వీక రించి స్వతంత్ర అభ్యర్థి పుష్పా రాణి ని చివరి క్షణంలో ఓడి పో యేలా చేశారని అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లు వెత్తా యి. అంతేకా కుండా దండే విట్ట ల్ వద్ద కొందరు ఆదివాసి గిరిజ న నాయకులు ముడుపులు స్వీక రిస్తున్న ఫోటోలను సైతం బహిర్గతం చేశారు. అప్పట్లో ఈ ముడుపుల వ్యవహారం జిల్లా లో పెద్ద ఎత్తున దుమారం రే పింది. దీంతో తుడుం దెబ్బ రా ష్ట్ర కమిటీ పలువురు నాయకు లను సంఘం నుంచి బహిష్క రించింది. తనకు ఉన్న ఒకే ఒక ప్రత్యర్థి రెబల్ అభ్యర్థి నిర్మల్ కు చెందిన జడ్పిటిసి సభ్యుడు ప త్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి రంగంలో ఉండగా ఆయన నామినేషన్ విరమించు కున్నట్లయితే తన ఎన్నిక సునాయాస మ వుతుం దని, గెలుపు సాధ్య మవుతుం దని భావించి పత్తి రెడ్డి రాజేశ్వ ర్ రెడ్డి నామినే షన్ కూడా ఉప సంహరించు కున్నట్లు అధికా రులకు జేశారు. అయితే తాను ఏ మాత్రం అంగీ కరించలేదని, తాను తన నామినేషన్ ఉప సంహరించు కోలేదని, తన సం తకాలు ఫోర్జరీ చేసి ఎన్నికల అధికారులను తప్పు దోవ ప ట్టించి, తప్పుడు పత్రాలు సమ ర్పించి తన నామినేషన్ ఉప సంహరించు కున్నట్లు బు కా యించారని, అప్పట్లో పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి హైకోర్టు ను ఆశ్ర యించారు. దండే విట్టల్ ఎన్నిక ను సవాలు చేస్తూ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఎట్టకేల కు విజయం సాధించారు. సరైన సాక్షాధారాలు సమ ర్పించడం తో హైకోర్టు దండె విట్టల్ ఎన్నిక చెల్లదంటూ సంచలన తీర్పు వెలువరించింది.

### బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ

తెలంగాణలో తిరుగులేని పార్టీ గా వెలుగొందిన బిఆర్ఎస్ పార్టీ నేడు పూర్తిగా చితకలబడిపో తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బి ఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ లు తగులుతూనే ఉన్నాయి. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వంలో మంత్రులుగా పనిచేసి న సీనియర్ నాయకులు ఒకరి, కొకరు గా పార్టీని వీడుతూ ఆ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తీస్తు న్నా రు. అనేకమంది మాజీ మంత్రులు ఆ పార్టీని వీడి కాంగ్రె స్, బిజెపి లో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ పార్టీ సంక్షోభంలో పడిపోయింది. అనేకమంది సీనియర్లు ఆ పార్టీ కి గుడ్ బై చెప్పేశారు. పదేళ్ల త ర్వాత రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడం, అనంతరం బిఆర్ ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ లో అరె స్టు కావడం, పోన్ ట్యాపింగ్ కే సు లాంటి అనేక పరిణామా లు చోటు చేసుకున్నాయి. ఆ పార్టీ ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీకి తెలం గాణ రాష్ట్రంలో అనేకమంది ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, ప్రతి నిధులు దూరమ వుతూ వస్తు న్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తిరుగులేని పార్టీగా అవతరించి న బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా బల హీన పడుతుంది. దెబ్బ మీద దెబ్బలు తగలడం తో ఆ పార్టీ సంక్షోభంలో పడిపోతోంది.

## బెంగాల్లో హిందువులకు రక్షణ లేదు



మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ, టీఎంసీతోపాటు కాంగ్రెస్ నేత రాహుల్‌ను టార్గెట్ చేస్తూ ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, సరదాగా గడపడానికి పుట్టలేదని, నా కోసం జీవించాలని కోరుకోవడం లేదని అన్నారు. సేవ చేయాలనే సంకల్పంతో, 140 కోట్ల మంది గొప్ప భారత మాత దేశ ప్రజలకు సేవ చేయడానికి వచ్చానన్నారు. దేశ ప్రజలందరూ ఎంతగానో ఆశీర్వదించారు. భగవంతుని రూపంలో ఉన్న వ్యక్తులు ఇన్ని వరాలను కురిపిస్తారని, ఈ ఆశీర్వాదాలు మరింతగా పెరగాలని మోదీ ఆకాంక్షించారు.మీ కలలను నెరవేర్చుకోవడానికి జీవితంలో ఒకే ఒక కల ఉందన్న ప్రధాని మోదీ.. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని తయారు చేసేందుకు, స్వావలంబన భారత్‌గా మార్చేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానన్నారు. నా భారతదేశం, నా కుటుంబం. నీ కలల కోసం దృఢ సంకల్పంతో జీవిస్తున్నానని తెలిపారు. ఇన్నేళ్లుగా మీరు నాకు అందించిన మద్దతు నన్ను నిరాడంబరపరిచింది. ఎవరైనా ప్రధానమంత్రి అయిన తర్వాత సులభంగా విశ్రాంతి తీసుకోవచ్చు. చరిత్రలో తన పేరును ఇప్పటికే నమోదు చేసుకు న్నాడు. కానీ, నేను ఆనందించడానికి ఇక్కడ లేనని, జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేయాలనుకుం టున్నాని ఉద్వేగభరితంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయడంపై ప్రధాని మోదీ తనదైన శైలి స్పందించారు. అమేథీ నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ ఇప్పటికే భయపడుతోందని ప్రధాని అన్నారు. భయపడవద్దు అంటూ రాహుల్ గాంధీకి సూచించారు. అమేథీని వదిలి రాయ్‌బరేలీకి రాహుల్ గాంధీ పారిపోయారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, రాహుల్ వాయనాడ్‌లో ఓడిపోతారని ప్రధాని జోస్యం చెప్పారు. అందుకే వాయనాడ్ నుండి పారిపోయి రాయ్ బరేలీకి వచ్చాడన్నారు. కాంగ్రెస్ 2019 కంటే తక్కువ సీట్లు గెలుస్తుందన్న మోదీ, తీస్తున్నారు. భయపడకండి అని వారు అందరితో అంటారు. ఈ రోజు అదే నేను వారికి చెప్తున్నాను.. భయపడకండి, పారిపోకండి. ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎలాంటి ఒపీనియన్ పోల్స్ అవసరం లేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని



వీళ్లు ఊరూరా తిరుగుతూ భయపడకండి అని చెబుతుంటారని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీని కూడా ప్రధాని మోదీ టా÷-గ్గ÷ట్ చేశారు. కాంగ్రెస్‌లో అతిపెద్ద నేతకు ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం లేదన్నారు. రాజస్థాన్‌కు పారిపోయిన ఆమె రాజ్యసభకు వచ్చారన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి తమ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. రాహుల్ కొత్త సీటు వెతుక్కుంటారని తాను ముందే చెప్పానని గుర్తుచేశారు. ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. యువరాజు వయనాడ్‌లో ఓడిపోనున్నారని, అక్కడ పోలింగ్ పూర్తయిన వెంటనే ఆయన మరో సీటు కోసం అన్వేషణ ప్రారంభిస్తారని చెప్పాను. అమేథీ అంటే భయంవేసి రాయ్‌బరేలీ వైపు పరుగులు తీసుకురాలేదని, కానీ ఓట్ల కోసం సమాజాన్ని ఎలా విభజించాలో మాత్రం తెలుసని విమర్శించారు. రాహుల్ పోటీపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీ కూడా స్పందించారు. గాంధీ కుటుంబం నుంచి ఏ ఒక్కరూ కూడా అమేఠీలో పోటీ చేయడం లేదంటే ఎన్నికలకు ముందే వారు అక్కడ ఓటమిని అంగీకరించారనడానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కంచుకోట అయిన అమేఠీకి 2004 నుంచి 2019 వరకు రాహుల్ ప్రాతినిధ్యం వహించారు. అయితే 2019లో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం వయనాడ్ సిట్టింగ్ ఎంపీ అయిన ఆయన అక్కడి నుంచి మరోసారి పోటీ చేశారు. ఈ క్రమంలోనే రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీ చేస్తారని ప్రకటన వచ్చింది. ఇంతకాలం ఈ స్థానానికి ఆయన తల్లి సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన సంగతి తెలిసిందే.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967